వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సీమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సీమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సీడ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కారకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 135 విశాఖపట్నం, 07 మార్చి 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

ఏపీలో అపారంగా సహజ వనరులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర ప్రదేశ్‌లోని సహజ వనరుల గురించి బయట ప్రపంచానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. అలాగే.. విశాఖ పెట్టుబడుల సదస్సు లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బ్రాండ్ కనిపించిందని, దేశమంతా వైజాగ్ సదస్సు గురించి చర్చించుకుంటోందని పేర్కొన్నారాయన. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైజాగ్ గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు ద్వారా రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన 352 ఎంవోయూలు, తద్వారా ఆరు లక్షలపైగా ఉద్యోగాలు కల్పించే దిశగా అడుగులు పడ్డాయన్నారు మంత్రి అమర్నాథ్. రాష్ట్రంలోని సహజ వనరులు బయట ప్రపంచానికి తెలియ జేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్న ఆయన.. దేశంలోనే మూడు కీలక కారిడార్‌లు ఏపీ మీదుగా సాగడం మంచి పరిణామమని పేర్కొన్నారు.

"భారత్‌లోనే అధిక వనరులు వున్న విశాఖ నగరం ఏపీలో వుండటం అదృష్టం. సుమారు 40 వేల ఎకరాలు స్థలం పరిశ్రమల కోసం సిద్ధంగా ఉంచాం. పారిశ్రామిక వేత్తలు కోరుకునే వివాద రహిత స్థలం.. నిరంతర విద్యుత్.. నీటి సరఫరా ఏపీలో అందుతున్నాయి. కేవలం 21 రోజుల్లో 23 ప్రభుత్వ శాఖల నుంచి అనుమతులు సింగిల్ విండో ద్వారా పరిశ్రమలకు అందిస్తాం. కొన్ని రాష్ట్రాల్లో కొన్ని అంశాలు ప్రాధాన్యత ఉంటే.. ఏపీలో మాత్రం 14 రంగాల్లో పెట్టుబడులకు అనువైన పరిస్థితి వుందని తెలిపారు మంత్రి అమర్నాథ్.

రెన్యువబుల్ ఎనర్జీ లో పెట్టుబడులు పుష్కలంగా వచ్చాయి. వెబ్ సైట్ ద్వారా ఎవరైనా పెట్టుబడులకు ముందుకు రావచ్చు. పెట్టుబడుల సదస్సు చూసిన తర్వాతైనా ప్రతిపక్ష పార్టీలో మార్పు వస్తుందని అనుకుంటున్నా. ప్రతిపక్ష నేత చంద్రబాబు కూడా విండ్ లేదంటే సోలార్ పవర్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. త్వరలోనే మచిలీ పట్నం. భావనపాడు పోర్టులు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతాం. పారిశ్రామిక వేత్తలకు ఏపీ ఎప్పుడూ అనుకూలం .ఒక్క ఫోన్ కాల్ దూరంలో ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు అందుబాటులో ఉంటుంది.

భారీ పెట్టుబడులు ఏపీలో కార్య రూపం దాల్చే రీతిన అధికారులు చర్యలు చేపట్టారు. పెట్టుబడుల అమలు కోసం ప్రత్యేకంగా అధికారుల కమిటీ నీ ప్రభుత్వం నియమించింది కూడా. ప్రతీ వారం దీనిపై చీఫ్ సెక్రెటరీ స్థాయిలో సమీక్ష ఉంటుంది. అలాగే ప్రతీ నెలలో కనీసం ఒక పరిశ్రమ వచ్చేలా చర్యలు చేపడుతున్నాం అని మంత్రి అమర్నాథ్ తెలిపారు. రాబోయే రోజుల్లో సీఎం జగన్ వస్తారని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు. ఢిల్లీలో స్వయంగా సీఎం జగనే ఆ విషయాన్ని చెప్పారన్నారు.

ఐటీ రంగంలో 35వేల కోట్ల రూపాయల ఒప్పందాలు జరిగాయని

(మిగతా 2లో)

ఉపాధి కల్పన వేగవంతం : ప్రధానమంత్రి

విజయవాడ, (పీఐబీ): గుజరాత్ ప్రభుత్వం ఆధ్వర్యం లో జరిగిన రోజ్ గార్ మేళా ను ఉద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వీడియో మాధ్యమం ద్వారా సోమవారం ప్రసంగించారు.

జన సమూహాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం హోలీ పండుగ దగ్గర పడిందని, మరి నియామక లేఖల ను అందుకొన్న వారు రెట్టింపు సంబురాలను జరుపుకొంటారని పేర్కొన్నారు. రోజ్ గార్ మేళా గుజరాత్ లో జరుగుతూ ఉండటం ఇది రెండోసారి అని ప్రధాన మంత్రి పేర్కొంటూ, యువతీ యువకులకు నిరంతర అవకాశాల కల్పన కు, మరి దేశం అభివృద్ధిలో వారి యొక్క సామర్థ్యాన్ని వినియోగించుకోవడంలో ప్రభుత్వం యొక్క నిబద్ధత ను గురించి ప్రముఖం గా ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం లో మరియు ఎన్ డిఎ పాలిత రాష్ట్ర ప్రభుత్వాల లో అన్ని విభాగాలు గరిష్ఠ సంఖ్య లో ఉద్యోగాల ను ఇవ్వడం కోసం నిరంతరయం గా క్రమిస్తున్నాయంటూ ప్రధాన మంత్రి ప్రసన్నత ను వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వాని కి తోడు, ఎన్ డిఎ అధికారం లో ఉన్న 14 రాష్ట్రాల లో మరియు కేంద్ర పాలిత ప్రాంతాల లో ఉద్యోగ మేళాలు క్రమం తప్పక జరుగుతూ ఉన్నాయి అని ప్రధాన మంత్రి తెలియ జేశారు. కొత్త బాధ్యత ను భుజాని కి ఎత్తుకొన్న యువత 'అమృత కాలం' లోని తీర్మానాల ను నెరవేర్చే దిశ లో పూర్తి సమర్పణ భావం తో, నిష్ఠ తో తోడ్పడుతారు అనే నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు.

గడచిన 5 సంవత్సరాల లో ఉపాధి కల్పన కేంద్రం ద్వారా వివిధ రంగాల లో కొలువుల ను పొందిన 18 లక్షల మంది యువతీ యువకుల కు తోడు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల ను సంపాదించిన యువతీ యువకుల సంఖ్య 1.5 లక్షల కు పైబడింది అని ప్రధాన మంత్రి వెల్లడించారు. గుజరాత్ ప్రభుత్వం ఒక రిక్రూట్ మెంట్ కేలండర్ ను తయారు చేసి, నిర్ణీత కాలం లోపల నియామక ప్రక్రియ ను ముగించింది అని కూడా ఆయన చెప్పారు. ఈ సంవత్సరం లో రాష్ట్ర ప్రభుత్వం లో 25 వేల మంది కి పైగా యువతీ యువకుల కు నౌకరీ లను ఇచ్చేందుకు సన్నాహాలు కొనసాగుతున్నాయి అని ప్రధాన మంత్రి చెప్పు, యాచత్న నియామక ప్రక్రియ ను సాంకేతిక విజ్ఞాన సహాయం తీసుకొని, పారదర్శకం గా మలచడమైంది అన్నారు. దీని లో భాగం గా వేరు వేరు డిజిటల్ ప్లాట్ ఫార్మ్ స్, మొబైల్ ఏప్స్, ఇంకా వెబ్ పోర్టల్స్ ను అభివృద్ధి పరచడం జరిగింది అని తెలిపారు.

యువత కోసం కొత్త అవకాశాల ను ఇవ్వడం లో ప్రస్తుత ప్రభుత్వం యొక్క ప్రయాసల ను గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రస్తావిస్తూ, మౌలిక సదుపాయాల సంబంధి ప్రాజెక్టులు, అభివృద్ధి సంబంధి ప్రాజెక్టుల ద్వారా ను, తయారీ ని ప్రోత్సహించడం ద్వారా ను దేశం లో స్వతంత్రోపాధి కల్పనకు సరి అయినటువంటి వాతావరణాన్ని ఏర్పరచడం ద్వారా ను ప్రత్యక్ష ఉపాధి కల్పన మరియు పరోక్ష ఉపాధి కల్పన లకు సంబంధించిన ఉమ్మడి వ్యూహాన్ని అవలంబించాలి అని ప్రధాన మంత్రి అన్నారు. ఉద్యోగాల స్వభావం లో చోటు చేసుకొంటున్న మార్పుల కు అనుగుణం గా యువతీ యువకుల కు పూచీకత్తు తో కూడిన ఆర్థిక సహాయాన్ని అందించడం తో పాటు, నైపుణ్యాభివృద్ధి మీద కూడా ప్రభుత్వం శ్రద్ధ తీసుకొంటోందని ఆయన వెల్లడించారు.

"ఎప్పుడైతే అభివృద్ధి తాలూకు చక్రాలు కదులుతూ ఉన్నాయో, అప్పుడు ప్రతి రంగం లోను ఉద్యోగ అవకాశాలు ఏర్పడుతాయి" అని ప్రధాన మంత్రి అన్నారు. మౌలిక సదుపాయాలు, సమాచార సంబంధి సాంకేతిక విజ్ఞానం లతో పాటు, దేశం లోని ఇతర రంగాల లో ప్రాజెక్టుల అభివృద్ధి కై లక్షల కొద్దీ రూపాయలు వెచ్చించడం జరుగుతోంది అని ఆయన నొక్కి చెప్పారు. ఒక గుజరాత్ లోనే ప్రస్తుతం 1.25 లక్షల కోట్ల రూపాయలు విలువైన పథకాలు కొనసాగుతున్నాయి, అంతేకాకుండా, ఈ సంవత్సరం బడ్జెటు లో మౌలిక సదుపాయాల కు గాను 10 లక్షల కోట్ల రూపాయల ను ఇవ్వాలని ప్రతిపాదించడం జరిగింది అని ఆయన తెలిపారు.

"రాబోయే కాలం లో భారతదేశం అతిపెద్ద తయారీ కేంద్రం గా అవుతుంది అని ప్రపంచం అంతటా ఉన్నటువంటి నిపుణులు నమ్ముతున్నారు" అని ప్రధాన మంత్రి అన్నారు. భారతదేశం లో ఈ విధమైన క్రాంతి కి నాయకత్వం వహించేది యువతే అని ఆయన స్పష్టం చేశారు. గుజరాత్ లోని దాహోద్ లో 20 వేల కోట్ల రూపాయల పెట్టుబడి తో రైల్ వే ఇంజన్ ఫ్యాక్టరీ ని నిర్మించడం జరుగుతోంది, అంతేకాదు, సమీప భవిష్యత్తు లో ఇది సెమికండక్టర్‌లకు ఒక

(మిగతా 2లో)

ఫ్లూ పంజా!

న్యూఢిల్లీ: ఓ పట్నాన తగ్గని జ్వరం.. అదే పనిగా దగ్గు.. తోడుగా శ్వాసకోశ సమస్యలు..! కొలుకునేందుకు సాధారణం కంటే అధిక సమయం పడుతోంది..! దేశవ్యాప్తంగా ఇన్‌ఫ్లుయెంజా పంజా విసురుతోంది. అధిక సంఖ్యలో కేసులు నమోదవుతున్నాయి. కొవిడ్ వైరస్‌తో సుదీర్ఘ పోరాటం జరిపి ఇప్పుడిప్పుడే ఊపిరి పీల్చుకుంటుండగా.. దాదాపు అదే లక్షణాలతో మరోసారి ఇబ్బంది ఎదురవుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాగా, తాజా కేసులకు చాలావరకు ఇన్‌ఫ్లుయెంజా-ఏ ఉప రకం "హెచ్3ఎన్2' వైరస్ కారణమని గుర్తించినట్లు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) తెలిపింది. ఇతర ఉప రకాలతో పోలిస్తే ఈ వైరస్ ప్రభావం ఎక్కువని, దీంతో ఆస్పత్రుల్లో చేరికలు పెరుగుతున్నాయని పేర్కొంది.

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయం ఖాయం: జీవీఎల్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఇటీవల ప్రకటించిన ఈశాన్య రాష్ట్రాల ఎన్నికలు ఫలితాల్లో బీజేపీ సాధించిన విజయం రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ విజయానికి సంకేతం అని రాజ్య సభ సభ్యులు, దక్షిణాది రాష్ట్రాల పార్లమెంట్ చీఫ్ విప్ శ్రీ జి వి ఎల్ నరసింహ రావు అన్నారు. లా సన్స్ బే కాలనీ బీజేపీ కార్యాలయంలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇది చారిత్రక విజయం అన్నారు. రాహుల్ గాంధీ పాద యాత్ర తరువాత జరిగిన తొలి ఎన్నికల్లోనే కాంగ్రెస్ పార్టీ తుడిచి పెట్టుకు పోయింది అన్నారు. ప్రజలు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తిరస్కరించారు అన్నారు. ఇక దక్షిణాది రాష్ట్రాల పై బీజేపీ దృష్టి సారించింది అన్నారు. ప్రధాన మంత్రి నాయకత్వంలో భారత దేశం అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తుంది అన్నారు. శాసన మండలి లో ప్రజా వాణి వినిపించాలి అంటే బీజేపీ మద్దతు అభ్యర్థి శ్రీ పి వి యన్ మాధవ్ ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. గతంలో ఈ ప్రాంత బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ లు అభివృద్ధి కోసం పాటు పడ్డారు అని గుర్తు చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల సమస్యలను గతంలో ఎమ్మెల్సీ మాధవ్ కేంద్రం దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగింది అని గుర్తు చేశారు. మాధవ్ తండ్రి దివంగత శ్రీ పి వి చలపతి రావు రెండు సార్లు ఎమ్మెల్సీ గా పని చేశారు అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి, భవిష్యత్ దృష్ట్యా మరోసారి మాధవ్ ను ఎమ్మెల్సీ గా గెలిపించాలని కోరారు.

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ పి విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ, శాసన మండలి లో ప్రతిపక్షం లేకుండా చేయాలి అని వైసీపీ కుట్ర చేస్తుంది అని దుయ్య బట్టారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాధవ్ ను మరోసారి గెలిపించాలని కోరారు. మీడియా సమావేశంలో బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు శ్రీ ఎం రవీంద్ర పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై డీఆర్వో సమీక్ష

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎం.ఎల్.సీ ఎన్నికలలో అభ్యర్థుల ప్రచారం నిమిత్తం వచ్చిన ధరఖాస్తులను సింగిల్ విండో కమిటి పరిశీలించి మొదట వచ్చిన వారికి మొదట ప్రాధాన్యత గా అనుమతులను మంజూరు గావించాలని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి తెలిపారు. సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్‌లో సింగిల్ విండో కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ఎం.ఎల్.సి ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు ర్యాలీలు నిర్వహించుకొనుట, వాహనాలు మొదలగు వాటి కోసం సమర్పించిన ధరఖాస్తులను ఎప్పటికపుడు పరిశీలన చేసి అవసరమైన అనుమతులను వెంటనే మంజూరు గావించాలన్నారు. సింగిల్ విండో కమిటి కలెక్టరేట్ నుండి విధులను నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు హాజరయ్యారు.

అర్జీలు రీఓపెన్ కాకుండా చూసుకోవాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కె. ఎస్.విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో స్పందన దరఖాస్తుల పరిష్కారం పై అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగులో ఉన్న పిటీషన్లు వెంటనే పరిష్కరించాలన్నారు. స్పందనలో వచ్చిన ఏ ఒక్క అర్జీ రీఓపెన్ కాకుండా ఆయా శాఖ అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయి అధికారులందరు సంబంధిత శాఖల వారి స్పందనలో వచ్చిన అర్జీలను వారం చివర రోజున తప్పనిసరిగా పరిష్కారం చూపాలని అన్నారు. అర్జీలు వచ్చిన 24 గంటల లోపు వెబ్ సైట్ ఓపెన్ చేసి అర్జీని పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టాలన్నారు.

సోమవారం స్పందన కార్యక్రమంలో 162 విజ్ఞప్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జ్యోతి మాధవి, అర్జీవో హుస్సేన్ సాహెబ్ ,డి స్ ఓ సూర్య ప్రకాశరావు ,జీఏఎంసీ అధికారులు, పోలీస్ అధికారులు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వైరస్‌పై పోరాటానికి సాంకేతిక పరిజ్ఞానంపై సదస్సు

విజయవాడ, (పీఐబీ): 2020 జనవరిలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కొవిడ్ -19ను ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించడానికి చాలా ముందు, మహమ్మారి నిర్వహణ సంబంధిత వివిధ అంశాలపై అంకితభావంతో దృష్టి సారించే ప్రక్రియలు నిర్మాణాలు రూపొందించబడ్డాయి. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం కొవిడ్ -19ను సమర్థవంతంగా నిర్వహించడానికి ఒక సమగ్ర ప్రతిస్పందన వ్యూహాన్ని అవలంబించడం ద్వారా 'హెల్త్ ఆఫ్ గవర్నమెంట్' - 'హెల్త్ ఆఫ్ సొసైటీ' విధానాన్ని క్రియాశీలంగా, ముందస్తుగా, గ్రేడింగ్ పద్ధతిలో అవలంబించింది. వ్యాక్సినేషన్ వల్ల ఆర్థిక ప్రభావం, సంబంధిత అంశాలపై 'ది ఇండియా డైలాగ్' సెషన్ లో చర్చువల్ గా ప్రసంగించిన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ఈ విషయాన్ని వెల్లడించారు. స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీకి చెందిన ఇన్ స్టిట్యూట్ ఫర్ కాంపిటీటివ్ నెస్ , యూఎస్ -ఆసియా టెక్నాలజీ మేనేజ్ మెంట్ సెంటర్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి.

'హీలింగ్ ది ఎకానమీ: భారత వ్యాక్సినేషన్, సంబంధిత అంశాలపై ఆర్థిక ప్రభావాన్ని అంచనా వేయడం' పేరుతో స్టాన్ ఫోర్డ్ విశ్వవిద్యాలయం, ఇని స్టిట్యూట్ ఫర్ కాంపిటీటివ్ నెస్ రూపొందించిన వర్కింగ్ పేపర్ ను కూడా మాండవీయ ఈ సందర్భంగా విడుదల చేశారు.

వైరస్ వ్యాప్తిని నిరోధించే చర్యగా కంటైన్మెంట్ పాత్రను ఈ పత్రం చర్చిస్తుంది. వైరస్ ను కట్టడి చేయడంలో టాప్-డౌన్ విధానానికి భిన్నంగా, బాటమ్ -అప్ విధానం కీలకమని ఇది హైలైట్ చేస్తుంది. కాంటాక్ట్ ట్రేసింగ్, మాస్ టెస్టింగ్, హెల్త్ క్వారంటైన్, అవసరమైన వైద్య పరికరాల పంపిణీ, ఆరోగ్య మౌలిక సదుపాయాలను పునరుద్ధరించడం, కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో భాగస్వాముల మధ్య నిరంతర సమన్వయం వంటి క్షేత్రస్థాయిలో పటిష్టమైన చర్యలు వైరస్ వ్యాప్తిని అరికట్టడమే కాకుండా ఆరోగ్య మౌలిక సదుపాయాలను పెంచడంలో సహాయపడ్డాయని స్టాన్ ఫోర్డ్ నివేదిక పేర్కొంది.

కంటైన్మెంట్, రిలీఫ్ ప్యాకేజ్, వ్యాక్సినేషన్ అడ్మినిస్ట్రేషన్ అనే మూడు అంశాలను ఇది వివరిస్తుంది. కొవిడ్-19 వ్యాప్తిని అరికట్టడం, జీవనోపాధిని కొనసాగించడం, వైరస్ కు వ్యతిరేకంగా రోగనిరోధక శక్తిని పెంపొందించడం ద్వారా ప్రాణాలను కాపాడటంలో, ఆర్థిక కార్యకలాపాలను నిర్వారించడంలో ఈ మూడు చర్యలు కీలకమని పేర్కొంది.

మునుపెన్నడూ లేని స్థాయిలో దేశవ్యాప్త వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా భారతదేశం 3.4 మిలియన్లకు పైగా ప్రాణాలను కాపాడగలిగిందని వర్కింగ్ పేపర్ పేర్కొంది. వర్కింగ్ పేపర్ ప్రకారం, వ్యాక్సినేషన్ ప్రచారం ఎల్లప్పుడూ ప్రాణాలను కాపాడటంపైనే సాగింది.కాగా, ఇది 18.3 బిలియన్ అమెరికన్ డాలర్ల నష్టాన్ని నివారించడం ద్వారా సానుకూల ఆర్థిక ప్రభావాన్ని ఇచ్చింది. వ్యాక్సినేషన్ క్యాంపెయిన్ ఖర్చును పరిగణనలోకి తీసుకున్న తర్వాత దేశానికి 15.42 బిలియన్ డాలర్ల నికర ప్రయోజనం లభించింది.

దేశ ప్రజల ప్రయత్నాలను ప్రశంసించిన డాక్టర్ మాండవీయ, కొవిడ్ పై పోరాటంలో ప్రభుత్వానికి, ఇతర భాగస్వాములకు సహకరించిన పౌరులకు ఈ విజయంలో ఎక్కువ భాగం ఘనత ను ఇచ్చారు. ప్రధాని ముందస్తు లాక్డౌన్

(మిగతా 2లో)

ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర పోలీస్ కమిషనర్ శ్రీ సి.హెచ్ శ్రీకాంత్, ఐ.పీ.ఎస్., వారి ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మార్చి 05న ఇసుక, మద్యం, NDPS కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు(T.N Act), బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు.

గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో గేమింగ్ యాక్ట్ నందు ఒక కేసు నమోదు చేసి ఏడుగురిని అరెస్టు చేసి 15200 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నారు

నగరమంతా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో లా & ఆర్డర్ మరియు క్రైమ్ టీమ్స్ మరియు మొబైల్స్ తో గస్తీ నిర్వహించి 290 హెచ్‌కల్స్ ను తనిఖీ నిర్వహించడం జరిగినది.

నగరంలో పలు ప్రాంతాలలో 73 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు.

పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాల గురించి అవగాహన తరగతులు నిర్వహించారు. అనుమానిత ప్రదేశాలు మరియు షాపులను తనిఖీ చేశారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 167 మందిపై కేసులు నమోదు చేశారు.

నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 34 కేసులు నమోదు చేయబడ్డాయి. ఆటో పైలెషన్ కేసులు 98 నమోదు చేశారు. ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 1487 కేసులు నమోదు చేశారు.

నగరంలోని ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పిస్తు 36 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు.

నగర పోలీసులు వాహన తనిఖీలు, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, విజబుల్ పోలీసింగ్ నిర్వహించడం,దిశా పెట్రోలింగ్,బీట్ సౌండ్ బందోబస్తు నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు.

హఠాత్తుగా దేశమంతటా శ్వాసకోశ సమస్యలు

న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా హఠాత్తుగా పెరుగుతున్న జ్వరం, దగ్గు కేసులకు 'ఇన్ ఫ్లూయెంజా ఎ ఉపరకం హెచ్ ఎన్2' వైరస్ ప్రధాన కారణమని భారత వైద్య పరిశోధన మండలి(ఐసీఎంఆర్) గుర్తించింది. ఈ ఉప రకం వైరస్ ఫ్లూ కు కారణమవుతుందని, ఇతర ఇన్ఫ్లూయెంజా ఉపరకాల కన్నా దీని వల్ల ఎక్కువ మంది దవాఖానాలో చేరుతున్నారని వెల్లడించింది.

దేశ వ్యాప్తంగా ఉన్న తన వైరస్ పరిశోధన, చికిత్స ప్రయోగశాలల నుంచి సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఐసీఎంఆర్ ఈ ప్రకటన చేసింది.

డిసెంబర్ 15 నుంచి నేటి వరకు తీవ్రమైన శ్వాస కోశ ఇన్ఫెక్షన్లు, ఇన్ ఫ్లూయెంజా అండ్ పేషంట్ ఆనారోగ్యానికి హెచ్ 3ఎన్2 వైరస్ కారణమని చెప్పింది. ఈ వైరస్ కారణంగా దవాఖానాలో చేరిన వారిలో 92 శాతం మంది జ్వరం, 86 శాతం మంది దగ్గు, 27 శాతం ఊపిరాడ కపోవడం, 16 శాతం గురకతో బాధ పడుతున్నారని తెలిపింది. అదనంగా 16 శాతం మంది న్యుమోనియా లక్షణాలు, 6 శాతం మూర్ఛతో ఇబ్బంది పడుతున్నారని వివరించింది.

రైల్వే మంత్రిగా ధన్యవాదాలు తెలిపిన ఎంపీ డాక్టర్ సత్యవతి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అమృత్ భారత్ పథకాన్ని ప్రవేశపెట్టినందుకు కేంద్ర ప్రభుత్వానికి,అనకాపల్లి రైల్వే స్టేషన్ ఈ పథకం కింద ఎంపిక చేయడం పట్ల కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని తపనతో నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి ప్రత్యేక ధన్యవాదాలు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాదాపు 10నుండి 30 కోట్ల వ్యయంతో ఈ పథకం కింద ఎంపిక చేసిన ప్రతి స్టేషన్ ను అభివృద్ధి చేయడం జరుగుతుందని ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు ముఖ్యంగా ప్రయాణికులకు కూర్చోవడానికి వీలుగా బెంచీలు , తాగునీటి సదుపాయం,పార్కింగ్ సదుపాయం,పచ్చదనం, పరిశుభ్రత,లిఫ్టు, ఎస్కలేటర్లు,ఫుడ్ కోర్ట్,మొబైల్ బుక్ స్టాల్స్, రైల్వే స్టేషన్ లో స్థానిక హస్త కళా ఉత్పత్తుల విక్రయాలు , ప్రయాణికులకు అదనపు వెయిటింగ్ హాలు ఇటువంటి సదుపాయాలు ఈ పథకం ద్వారా అందుతాయని తెలియజేయడం జరిగినది.

ఆర్ఐఎన్ఎల్ ద్వారా మరొక మహోన్నత చర్య

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వినికిడి వికలాంగులకు సహాయ పరికరాలను అందించడానికి కార్పొరేట్ పర్యావరణ బాధ్యత(సిఇఆర్) చొరవ కింద ఆర్థిక సహాయాన్ని అందించిన ఆర్ఐఎన్ఎల్ " రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ మెడ్ టెక్ జోన్ (AMTZ), విశాఖపట్నం, ఆర్టిఫిషియల్ లింబ్ సెంటర్ మరియు మెడివాలీ ఇంక్యుబేషన్ కౌన్సిల్‌ల ద్వారా వినికిడి సహాయ పరికరాలను అందించడానికి కార్పొరేట్ పర్యావరణ బాధ్యత చొరవ కింద రూ.10.57 లక్షల ఆర్థిక



సహాయాన్ని అందించింది.

భాగవతుల చారిటబుల్ ట్రస్ట్, ఎంవీఎస్ఎస్ స్కూల్, అరుణోదయ స్పెషల్ స్కూల్, సన్ ఫ్లవర్ స్పెషల్ స్కూల్‌లకు చెందిన నాలుగు స్థానిక విద్యాసంస్థల్లో వినికిడి లోపం ఉన్న 118 మంది పిల్లలకు వినికిడి సహాయ పరికరాలను అందించారు.

విశాఖపట్నంలోని మెడ్ టెక్ జోన్‌లో ఈరోజు (06.03.2023) 118 మంది పిల్లలకు హియరింగ్ ఎయిడ్ స్క్రీనింగ్ మరియు ఫిట్నెస్ క్యాంపు నిర్వహించారు. G. గాంధీ, CGM (HR)-CS, ఆర్ఐఎన్ఎల్‌తో పాటు ఆర్ఐఎన్ఎల్ యొక్క CSR విభాగం నుండి ఎగ్జిక్యూటివ్‌లతో పాటు, Dr. జితేంద్ర శర్మ, మేనేజింగ్ డైరెక్టర్ & వ్యవస్థాపక CEO, ఆంధ్రప్రదేశ్ మెడ్ టెక్ జోన్‌కు చెందిన డివిజనల్ హెడ్‌లు మరియు శాస్త్రవేత్తలు మరియు వైద్య బృందం & నాలుగు విద్యాశాఖల అధిపతులు సంస్థల శిబిరానికి హాజరై పిల్లలు మరియు తల్లిదండ్రులతో సంభాషించారు.

మంగళవారం 07-03-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర రుతువు
ఫాల్గుణ మాసం

తిథి : శు. పూర్ణిమ సా. 05.47
నక్షత్రం : పుబ్బ రా. 02.14
వర్జ్యం : ఉ. 08.47 ల 10.30

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

ఏపీ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ డైరీ ఆవిష్కరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ 2023 రాష్ట్ర డైరీని సోమవారం రాష్ట్ర భారీ పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి గుడివాడ అమర్నాథ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. సీతమ్మధారలోని ఒక ప్రైవేటు భవన్ లో వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ విశాఖ యూనిట్ అధ్యక్షుడు లో మంత్రి తన చేతుల మీదగా ఈ డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ పరముగా సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ప్రపంచ పెట్టుబడులు సదస్సును విజయవంతం చేసిన. జర్నలిస్టులకు మంత్రి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సభ్యులు సంక్షేమానికి ఫెడరేషన్ అందిస్తున్న సేవలను మంత్రి కొనియాడారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారంలో తమ యూనియన్ ముందు వరుసలో ఉందన్నారు. రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ కార్య వర్గ సభ్యులు నిరంతరం సభ్యుల సమస్యల పరిష్కారానికి పాటాటం సాగిస్తుందన్నారు. మంత్రి తో పాటు వైసిపి నేతలు కేకే రాజు, రవి రెడ్డి, సతీష్ వర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అర్బన్ యూనిట్ అధ్యక్షులు పి నారాయణ అధ్యక్షత వహించగా.. కార్యదర్శి అనురాధ. బ్రాడ్ కాస్ట్ విశాఖ జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వర రావు, రామకృష్ణ, డి. రవి కుమార్, జి. శ్రీనివాసరావు, కోశాధికారి సీతారామ మూర్తి సాంబ శివ రావు , పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

ఏపీలో అపారంగా సహజ వనరులు

వైజాగ్, శ్రీసిటీ తిరుపతిల్లో పెట్టుబడులకు ముందుకు వస్తున్నారన్నారు. నిర్ణీత సమయంలో పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న నిబంధన ప్రకారం ఒప్పందాలు జరిగాయన్నారు మంత్రి అమర్నాథ్.

ఉపాధి కల్పన వేగవంతం : ప్రధానమంత్రి

"పెద్ద కేంద్రం కూడా కాబోతోంది అని ఆయన వివరించారు.

"పెద్ద ఎత్తున ఉపాధి ని కల్పించాలి అనేది ప్రభుత్వం యొక్క అభివృద్ధి సంబంధి సమగ్ర వైఖరి" అని ప్రధాన మంత్రి అన్నారు. స్టార్ట్-అప్స్ కు ప్రోత్సాహాన్ని అందించేటట్టువంటి ఒక ఇకోసిస్టమ్ ను రూపొందించేందుకు విధాన కల్పన స్థాయి లో ముఖ్యమైన మార్పులు జరిగాయి అని ఆయన అన్నారు. దేశం లో ప్రస్తుతం 90 వేల కు పైగా స్టార్ట్-అప్స్ ఉన్నాయి అని ఆయన తెలిపారు. వీటి ద్వారా ఉద్యోగ అవకాశాల కల్పన సంభవిస్తాంది. అంతేకాకుండా, లక్షల కొద్దీ యువతీ యువకుల కు స్వతంత్రోపాధి దిశ లో (పేరణ లభిస్తున్నది అని ఆయన వివరించారు. "ప్రభుత్వం బ్యాంకు పూచీకత్తు లేకుండానే ఆర్థిక సహాయాన్ని ఇస్తోంది" అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ సందర్భం లో ఆయన ముద్ర యోజన గురించి మరియు స్టాండ్ అప్ ఇండియా పథకాన్ని గురించి తెలియ జేశారు. స్వయం సహాయ సమూహం లో చేరడం ద్వారా మహిళలు వారి కాళ్ళ మీద వారు బలం గా నిలబడగలుగుతున్నారు అని కూడా ఆయన అన్నారు. ప్రభుత్వం వైపు నుండి వందల కొట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఇవ్వడం జరుగుతోందన్నారు.

దేశంలో కొత్త అవకాశాల కు గాను నైపుణ్యం కలిగిన శ్రమశక్తి ని పెద్ద ఎత్తున తయారు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది అని ప్రధాన మంత్రి అంటూ, భారతదేశాని కీ ప్రపంచం లో మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థ అయ్యే సంభావ్యత ఉందన్నారు. నైపుణ్య అభివృద్ధి ద్వారా సమాజం లోని ప్రతి ఒక్క వర్గం లాభపడాలి అనేదే ప్రభుత్వం యొక్క ప్రయాస గా ఉంది అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. ఇది ప్రతి ప్రాంతం లో దళితుల కు, ఆదరణ కు నోచుకోకుండా మిగిలిపోయినటువంటి వర్గాల కు, ఆదివాసీల కు మరియు మహిళల కు సమానమైన అవకాశాన్ని కల్పిస్తోంది అని ఆయన అన్నారు. "యువత లో నైపుణ్యాభివృద్ధి కి ప్రాధాన్యాన్ని ఇవ్వడం జరుగుతోంది" అని ప్రధాన మంత్రి అన్నారు. పిఎమ్ కౌశల్ వికాస్ యోజన లో భాగం గా 30 స్కిల్ ఇండియా ఇంటర్ నేషనల్ సెంటర్స్ ను అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఈ సెంటర్స్ లో యువత కు నవతరం సాంకేతిక విజ్ఞానం ద్వారా శిక్షణ ను ఇవ్వడం జరుగుతుంది అని ప్రధాన మంత్రి వివరించారు. చిన్న చేతివృత్తి కళాకారుల కు శిక్షణ ను ఇచ్చే పిఎమ్ విశ్వకర్మ యోజన ను గురించి ఆయన మాట్లాడుతూ, దీని ద్వారా చిన్న వ్యాపారాల తో అనుబంధం కలిగిన వ్యక్తులు ప్రపంచ బజారు లోకి అడుగిడే విధం గా ఒక ప్రధానమైన ద్వారాన్ని వారి కి అందించడం జరుగుతుంది అని వివరించారు. కొలువుల స్వభావం మారుతూ ఉన్నందువల్ల తదనుగుణం గా యువత ను నిరంతరం సన్నద్ధం చేయడం లో పారిశ్రామిక శిక్షణ సంస్థల పాత్ర గురించి ప్రధాన మంత్రి స్పష్టం చేస్తూ, ఐటిఐ ల సంఖ్య నిలకడ గా పెరుగుతున్నది, గుజరాత్ లో ఐటిఐ లలో సీట్ లు అధికం అవుతున్నాయి అని పేర్కొన్నారు. "గుజరాత్ లో సుమారు 600 ఐటిఐ లలో దాదాపుగా 2 లక్షల సీట్ లు ఉన్నాయి. వాటిలో వేరు వేరు నైపుణ్యాల కు గాను శిక్షణ ను అందించడం జరుగుతోంది" అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. గుజరాత్ లో ఐటిఐ ల ఏర్పాటు ఎంతో బాగుంది అని అంటూ ఆయన తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఉద్యోగ కల్పన కు సంబంధించిన ప్రతి అవకాశాన్ని అభివృద్ధి పరచడం పట్ల ప్రభుత్వం శ్రద్ధ తీసుకొంటోందని, అదే స్వాతంత్ర్యం అనంతరం దశాబ్దాల పాటు ఈ విషయాన్ని చిన్నచూపు చూడడం జరిగిందని ప్రధాన మంత్రి అన్నారు. కేవడియా-ఆటా నగర్ లో యూనిటీ మాల్ తరహా లో ప్రతి రాష్ట్రం లో ఒక యూనిటీ మాల్ మరియు 50 కొత్త పర్యాటక కేంద్రా లను అభివృద్ధి చేయడం జరుగుతుంది అని బడ్జెటు లో ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు కు తీసుకు వచ్చారు. ఈ మాల్ లలో దేశం అంతటా తయారు అవుతున్న విశిష్ట ఉత్పాదనల ను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఏకలవ్య పాఠశాల లో దాదాపు గా 40 వేల మంది ఉపాధ్యాయుల ను నియమించడం కోసం ఒక కార్యక్రమాన్ని కూడా తీసుకోవడం జరిగింది అని ఆయన వివరించారు.

ఒక ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించాలి అనేది యువత కు ఏకైక లక్ష్యం అయినప్పుడు వారి వ్యక్తిత్వ అభివృద్ధి ఆగిపోతుంది అని ప్రధాన మంత్రి తన ప్రసంగం ఆఖరు లో హెచ్చరించారు. కఠోర శ్రమ మరియు సమర్పణ భావం.. ఇవి వారి ని ఇక్కడ కు తీసుకు వచ్చాయి. ఏదైనా కొత్త దానిని నేర్చుకొందాము అనేటటువంటి కోరిక వారి ని వారి జీవన పర్యంతం ముందుకు సాగిపోయేటట్టు గా తోడ్పడుతుంది అని ఆయన నొక్కి చెప్పారు. కర్మయోగి భారత్ ఆన్ లైన్ ప్లాట్ ఫార్మ్ లో ఉన్న వేరు వేరు ఆన్ లైన్ కోర్సుల ను చాలా వరకు సద్వినియోగ పరచుకోవలసిం గా యువత కు ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు. "మీకు ఉద్యోగం ఎక్కడ లభించినప్పటి కీ, మీ యొక్క నైపుణ్యాని కీ మెరుగులు పెట్టుకోవడం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ ను వహించండి. ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి మరింత మెరుగైన శిక్షణ ను అందుకొంటూ ఉండాలి అనేదే మా యొక్క ప్రభుత్వం గా ఉంది" అని ప్రధాన మంత్రి అన్నారు.

వైరస్‌పై పోరాటానికి సాంకేతిక పరిజ్ఞానంపై సదస్సు

నిర్ణయాన్ని కీలక మలుపుగా అభివర్ణిస్తూ, కోవిడ్-19ను ఎదుర్కోవడానికి టెస్ట్- ట్రాక్ - ట్రీట్ - వ్యాక్సినేషన్ - కోవిడ్ సముచిత ప్రవర్తన (క్యాట్) అమలుకు కట్టుబడి ఉండటం, వేగవంతమైన ,బలమైన సంస్థాగత ప్రతిస్పందనను అందించడం అనే ఐదు అంచెల వ్యూహంలో కమ్యూనిటీ ప్రతిస్పందనను ఉపయోగించుకోవడానికి ఇది ప్రభుత్వానికి సహాయపడిందని డాక్టర్ మాండవీయ పేర్కొన్నారు.

భాగస్వాముల మధ్య బలమైన సహకారం అవసరాన్ని పునరుద్ఘాటిస్తూ, కోవిడ్ సంబంధిత పథకాలు, మందులు, లాజిస్టిక్స్ అంటే ఎన్ -95, పిపిఇ కిట్లు, మెడికల్ ఆక్సిజన్ పరంగా ఆరోగ్య మౌలిక సదుపాయాలను పెంచడం, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ లలో మానవ వనరులను పెంచడం ,ఈ సంజీవని టెలిమెడిసిన్ సర్వీస్, ఆరోగ్య సేతు, కోవిడ్ -19 ఇండియా పోర్టల్ వంటి డిజిటల్ పరిష్కారాలను మోహరించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని డాక్టర్ మాండవీయ చెప్పారు. నిర్వహించిన 917.8 మిలియన్ల పరీక్షల కంటే అపూర్వమైన రేటుతో టెస్టింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను పెంచడానికి సమాన ప్రాధాన్యత ఇచ్చినట్టు, వైరస్ వేరియంట్లను పర్యవేక్షించడానికి జినోమిక్ నెట్వెలెన్స్ కోసం 52 ల్యాబ్ల నెట్వర్క్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

డాక్టర్ మాండవీయ మాట్లాడుతూ, "ఈ వేగాన్ని పెంచుకుంటూ, భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సినేషన్ డ్రైవ్ ను ప్రారంభించింది, 97% మొదటి మోతాదు , 90% రెండవ మోతాదు కవరేజిని పొందింది, అర్హులైన లబ్ధిదారులకు మొత్తం 2.2 బిలియన్ మోతాదులను ఇచ్చింది. ఈ డ్రైవ్ అందరికీ సమానమైన కవరేజ్‌పై దృష్టి సారించింది, కాబట్టి పౌరులందరికీ వ్యాక్సిన్లను ఉచితంగా అందించారు. 'హర్ ఘర్ దస్తక్', మొబైల్ వ్యాక్సినేషన్ బృందాలు, కో-విన్ వ్యాక్సిన్ మేనేజ్మెంట్ ప్లాట్ఫామ్ ప్రారంభం వంటి ప్రచారాలు, డిజిటల్ సాధనాలను చివరి మైలు డెలివరీని నిర్ధారించడానికి ఉపయోగించుకున్నారు. లక్ష్యంగా ఉన్న సమాచారం, విద్య కమ్యూనికేషన్ ద్వారా సమాజంలో భయాలను పోగొట్టడం, తప్పుడు సమాచారం ఇన్ఫోడెమిక్‌లను సమర్థంగా నిర్వహించడం మహమ్మారి నిర్వహణ విజయానికి దోహదపడిన అంశాలని కేంద్ర మంత్రి వివరించారు.

వ్యాక్సినేషన్ వల్ల కలిగే ప్రయోజనాలు దాని ఖర్చు కంటే ఎక్కువ ఉండడం విశేషమని నివేదిక తెలిపింది. టీకాను కేవలం ఆరోగ్య జోక్యంగా గాకుండా స్థూల ఆర్థిక స్థిరీకరణ సూచికగా పరిగణించాలని సూచించింది. "వ్యాక్సినేషన్ ద్వారా రక్షించబడిన ప్రాణాల మొత్తం జీవితకాల సంపాదన (వర్కింగ్ ఏజ్ గ్రూప్) 21.5 బిలియన్ డాలర్లకు చేరుకుంది" అని వర్కింగ్ పేపర్ హైలైట్ చేసింది. స్టాన్ ఫోర్డ్ విశ్వవిద్యాలయం నివేదిక ప్రకారం, "ఈ అన్ని వ్యాక్సిన్ల (కొవాక్సిన్ అండ్ కోవిషీల్డ్) అభివృద్ధి వైరస్ హానికరమైన దాడితో పోరాడటానికి దేశానికి సహాయపడింది పెద్ద సంఖ్యలో ప్రజలకు టీకాలు వేయడమే కాకుండా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థపై భారాన్ని కూడా తగ్గించింది".

పౌరుల కోసం ఉపశమన ప్యాకేజీలను ప్రశంసించిన డాక్టర్ మాండవీయ, "కేంద్ర, రాష్ట్ర ,జిల్లా స్థాయిలలో భాగస్వాముల మధ్య నిరంతర సమన్వయం కోవిడ్ -19 ప్రతికూల ప్రభావాలను తగ్గించడంలో సహాయపడటమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలకు ఉత్తేజాన్ని ఇచ్చింది" అన్నారు. బలహీన వర్గాలు, వృద్ధులు, రైతులు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు), మహిళా పారిశ్రామికవేత్తలు తదితరుల సంక్షేమ అవసరాలను తీర్చడంతో పాటు వారి జీవనోపాధికి తోడ్పాటును అందించేందుకు ప్రభుత్వం ఈ ప్యాకేజిని ప్రకటించింది. ఎంఎస్ఎంఇ రంగానికి మద్దతు ఇవ్వడానికి ప్రారంభించిన పథకాల సహాయంతో, 10.28 మిలియన్ల ఎంఎస్ఎంఇ లకు సహాయం అందించామని, ఫలితంగా 100.26 బిలియన్ డాలర్ల ఆర్థిక ప్రభావం పడిందని, ఇది జిడిపిలో 4.90% అని ఆయన అన్నారు.

మహమ్మారి సమయంలో ఆహార భద్రత కు భరోసా కల్పించినట్లు డాక్టర్ మాండవీయ పేర్కొంటూ, ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన (పిఎంజికెవై) వంటి కార్యక్రమాల గురించి తెలియజేశారు, వీటిని ఇది వర్కింగ్ పేపర్ లో కూడా ప్రముఖంగా ప్రస్తావించారు. ఎవరూ ఆకలితో ఉండకుండా చూడటంపై ప్రభుత్వం దృష్టి సారించిందని, 800 మిలియన్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలను పంపిణీ చేసిందని, దీని ఫలితంగా సుమారు 26.24 బిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక ప్రభావం పడిందని నివేదిక తెలిపింది. అదనంగా, పిఎం గరీబ్ కల్యాణ్ రోజ్గార్ అభియాన్ ప్రారంభం వలన కార్మికులకు తక్కణ ఉపాధి ,జీవనోపాధి అవకాశాలను అందించడంలో కూడా సహాయపడింది.

ఈ పథకం ద్వారా 4 మిలియన్ల మంది లబ్ధిదారులకు ఉపాధి లభించింది, దీని ఫలితంగా మొత్తం 4.81 బిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక ప్రభావం పడింది. ఇది జీవనోపాధి అవకాశాలను కల్పించింది. పౌరులకు ఆర్థిక బఫర్ ను సృష్టించింది అని వర్కింగ్ పేపర్ అభిప్రాయపడింది.

డాక్టర్ మాండవీయ ఈ నివేదిక వెనుక ఉన్న మొత్తం పరిశోధకులు ,విషయ నిపుణుల కృషిని ప్రశంసించారు .కోవిడ్ -19 సంక్షోభానికి వ్యతిరేకంగా మన కీలక వ్యూహాలు తెచ్చిన ఆర్థిక ప్రభావం పరిమాణాన్ని అర్థం చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ దీనిని చదవాలని కోరారు. భవిష్యత్తులో వచ్చే మహమ్మారులకు వ్యతిరేకంగా భాగస్వాములు సాయుధం కావడానికి ఇది సహాయపడుతుంది.

కేంద్ర ఆరోగ్య కార్యదర్శి శ్రీ రాజేష్ భూషణ్, బలమైన రాజకీయ సంకల్పంతో పాటు శాస్త్రీయంగా మద్దతు ,సాక్ష్యాధారాల ఆధారంగా దేశం ప్రతిస్పందన , నిర్ణయాధికార చురుకుదనాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రభుత్వ వ్యూహాలు దేశ వైవిధ్యాన్ని కూడా కలిగి ఉంటాయని ఇవి నిర్ధారించాయి, వేగంగా మారుతున్న పరిస్థితులకు తన ప్రతిస్పందనను విజయవంతంగా సమీకృతం చేశాయి. దాదాపు అన్ని కోవిడ్ వ్యాక్సిన్లు వాస్తవానికి వ్యాధిని తగ్గించే వ్యాక్సిన్లు అని, వ్యాధిని నిరోధించే వ్యాక్సిన్లు కావని పరిగణనలోకి తీసుకొని, ఆసుపత్రిలో చేరే రేట్లు ,ఇతర కారకాల వంటి సూక్ష్మాంశాలను చేర్చడానికి ఈ అధ్యయనాన్ని రేఖాంశ కోణంలో పొడిగించాలని ఆయన సిఫార్సు చేశారు.

స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ లెక్చరర్ డాక్టర్ అమిత్ కపూర్, స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ యూఎస్-ఆసియా టెక్నాలజీ మేనేజ్మెంట్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రిచర్డ్ దాసర్ ఈ నివేదికను విడుదల చేశారు. ఆరోగ్య కార్యకర్తలు ,పౌరులకు ప్రాధాన్యతనిచ్చే వ్యాక్సినేషన్ డ్రైవ్ ను భారతదేశం విజయవంతంగా ప్రారంభించిందని, భారీ స్థాయిలో ,వైవిధ్యంతో దానిని నిర్వహించిందని బిఎంజెఎఫ్ ఇండియా కంట్రీ ఆఫీస్ డైరెక్టర్ శ్రీ హరి మీనన్ వంటి ముఖ్య వక్తలు నొక్కి చెప్పారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలోని హార్వర్డ్ టిహెచ్ చాన్స్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ వి సుబ్రమణియన్ మాట్లాడుతూ, "కోవిడ్ వ్యాక్సినేషన్ డ్రైవ్ చురుకుదనం ఆకట్టుకుంటుంది, ప్రత్యేకించి దీనికి ఎటువంటి చారిత్రక ప్రాధాన్యత లేదు" అని అన్నారు. దీన్ని పిల్లలకు కూడా వర్తింపజేయవచ్చని ఆయన తెలిపారు. బయోసైన్స్, బయోఫార్మా రంగాల్లో భారత్ ఎదుగుతున్నదని హార్వర్డ్ యూనివర్సిటీ కంటిన్యూయింగ్ ఎడ్యుకేషన్ విభాగం ప్రొఫెసర్ మార్క్ ఎస్పోసిటో అన్నారు.

ఈ విజయం ప్రపంచానికి ఒక ఉదాహరణగా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా ఇతర సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి దాని వ్యూహాలను వర్తింపజేయవచ్చు. కోవిడ్ కాలంలో తీసుకున్న వివిధ కార్యక్రమాల ద్వారా చూపిన స్థితిస్థాపకత గురించి ప్రొఫెసర్ రిచర్డ్ దాసర్ వివరించారు. ప్రత్యక్ష ,పరోక్ష నిధుల ద్వారా 280 బిలియన్ అమెరికన్ డాలర్లు (బిఎంఎఫ్ ప్రకారం) ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపింది .రాష్ట్ర ప్రభుత్వ సామర్థ్యాలను పెంచడానికి సహాయపడింది.

వేడుకగా పంచముఖ ఆంజనేయ ఆలయం వార్షికోత్సవం

గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 74 వ వార్డు,దయాల్ నగర్ లోపలా వేంచేసియున్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ 20 వ వార్షికోత్సవం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఉదయం స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు, పుణ్యాహవాచనం ,మంత్రపుష్పం, పంచగవ్యం హెూమాలు తదితర పూజలు చేశారు.తొలి పూజలో వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.వంశీరెడ్డి చేతుల మీదుగా పంచామృత అభిషేకం జరిపించారు.దయాల్ నగర్, పైదిమాంబ కాలనీ,నెహ్రూ నగర్ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి సత్యనారాయణ, పి లోకేష్,బి కనకరాజు, జగ్గారావు, కూర్మారావు,ఎస్ నాయుడు,డి నాయుడు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

సప్త శతాబ్ది సాహితీ జయంతి మహోత్సవాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కడప నగరంలోని వైఎస్సార్సీపీ వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు వారి క్యాంపు కార్యాలయం నందు చమహా కవయిత్రి చమొల్ల సాహితీ పీఠం అధ్యక్షులు హనుమంతరావు గారి ఆధ్వర్యంలో మొల్లమాంబ సప్త శతాబ్ది సాహితీ జయంతి మహోత్సవములు పోస్టర్లను కడప నగర మేయర్ వైఎస్సార్సీపీ వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు గారు ఆవిష్కరించారు..

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయిబ్రహ్మణ కార్పొరేషన్ వైర్మెన్ యానదయ్య , వైఎస్సార్సీపీ నాయకులు నాయకురాలు కృష్ణవేణి, రామ మోహన్ రెడ్డి, ,మల్లికార్జున,కిరణ్ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర సమస్యలను పరిష్కరిస్తా



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రధాన సమస్యలు పరిష్కారంకు కృషి చేస్తా నని బిజెపిఎమ్మెల్సీ అభ్యర్థి మాధవ అన్నారు. స్థానిక రోటరీ కళ్యాణ మండపంలో జనసేన, బిజెపి ఆత్మీయ సమావేశంలో మాధవ్ మాట్లాడుతూ పట్టా బద్రులు సమస్యను పరిష్కరిస్తానని టీచర్లు కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులకు పదోన్నతి కల్పించడం గిరిజన ప్రాంతానికి ఉత్తరాంధ్ర 37 అసెంబ్లీ నియోజవర్గంలో జాతీయ రహదారులలో అనుసంధానం చేస్తూ ప్రధాని మోడీ ప్రభుత్వం రోడ్ల నిర్మాణం జరిగే లాగా ప్రణాళిక రూపొందించడం జరిగిందని దానిలో భాగంగానే ఉత్తరాంధ్ర మరింత అభివృద్ధి కోర్టు షిప్ యార్డ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగ పరిష్కారం కోసం కృషి చేశానని ఇంకా పరిష్కారం కాని సమస్యలను పరిష్కరించే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్తారన్నారు. మిగిలి ఉన్న రైల్వే జోన్ సుజల ప్రవంతి గిరిజన అభివృద్ధి ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ద్వారపు రెడ్డి పరమేష్ ,సీనియర్ నాయకులు కోలపర్తి శీను పీలా మురళి, కొణతాల అప్పలరాజు, వి.వి. రామరావు జనసేన నాయకులు తాడి రామకృష్ణ,శ్రీ రామదాసు గోవింద, దూలం గోపి ,మల్ల శీను తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ముందు ఇచ్చిన హామీలను అన్నిటిని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నెరవేర్చారని, పీటిని ప్రజలకు వివరించి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిని గెలిపించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కోరారు. ఉత్తరాంధ్ర పట్టభద్రులు నియోజకవర్గం నుంచి, వైసీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న సీతరాంజు సుధాకర్ విజయానికి న్యాయవాదులు కృషి చేయాలని ఆయన కోరారు. స్థానిక సీతమ్మధారలోని క్షత్రియ కళ్యాణ మండపంలో వైఎస్ఆర్సిపి న్యాయవిభాగ సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వం, ఆయన మీద ఉన్న నమ్మకంతో దేశం నలుమూలల నుంచి వచ్చిన పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి సంసిద్ధ వ్యక్తం చేశారని, 13 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులకు సంబంధించి ఎం ఓ యు లు కుదుర్చుకుందామని అమర్నాథ్ తెలియజేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సాధించిన ఈ విజయం పట్ల మారు మాట్లాడలేని ప్రతిపక్షాలు, ఏ విమర్శ చేయలేక ఎలా నిందించాలో చూస్తున్నారని ఆయన అన్నారు. సంక్షేమం కోసం డబ్బులు ఖర్చు పెట్టి, అభివృద్ధిని పక్కన పెట్టారన్న ప్రతిపక్షాలు విమర్శలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనపై ఉందని న్యాయవాదులకు ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఏ ప్రభుత్వము ఇవ్వలేనన్న సంక్షేమ పథకాలను జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారు కాబట్టే, ఆయన గురించి రాష్ట్రమంతా మాట్లాడుకుంటున్నారని అమర్నాథ్ చెప్పారు. ఏ వర్గాన్ని విస్మరించకుండా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నువరిపాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. మరో 15, 20 సంవత్సరాల తర్వాత వేరే ప్రభుత్వం వచ్చినా, జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను తొలగించలేదని అమర్నాథ్ అన్నారు. రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లు, డిజిటల్ లైబ్రరీలు వంటివి ఏర్పాటు చేసి జగన్మోహన్ రెడ్డి ప్రముఖుల మన్ననలు పొందుతున్నారని ఆయన చెప్పారు. ఇటీవల యూకే నుంచి వచ్చిన కౌన్సిల్ జనరల్ మన రాష్ట్రంలోని గ్రామాల్లో పర్యటిస్తూ రైతు భరోసా కేంద్రం చూసారని, సుమారు మూడు గంటల పాటు అందులో కూర్చుని కేంద్రం గురించి తెలుసుకున్నారని అమర్నాథ్ వివరించారు. న్యాయవాదులు ఎమ్మెల్సీ ఎన్నికలలో కీలక పాత్ర పోషించాలని సీతరాంజు సుధాకర్ విజయానికి శక్తి వంచన లేకుండా పనిచేయాలని మంత్రి అమర్నాథ్ అభ్యర్థించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

గంగవరం ధనంత్ కుటుంబ సభ్యులు పరామర్శించిన రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు

గాజువాక, (విశాఖ సమాచారమ్): గంగవరం నివాసి ఇటీవల మలేషియా దేశం శిబు ప్రాంతం షిప్ లో ప్రమాదవశాత్తు మరణించారు. వారి కుటుంబ సభ్యులను రాజ్యసభ ఎంపీ దక్షిణాది రాష్ట్రాల విప్ జీవీఎల్ నరసింహారావు సోమవారం ఉదయం గంగవరం వీరి ఇంటికి వెళ్లి మృతుడు ధనంత్ తండ్రి కోరి కొండయ్య తల్లి లక్ష్మి తమ్ముడు భార్గవ్ లనుపరామర్శించారు.

ఈ సందర్భంగా ఎంపీ జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ ఫిబ్రవరి నెల 13వ తేదీన మలేషియా సిబు ప్రాంతం షిప్ లో పనిచేస్తున్న సీమెన్ ధనంత్ ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై అతి చిన్న వయసు 22 ఏళ్లకే మృతి చెందడం బాధాకరమని అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

మలేషియా గవర్నమెంటు ఇండియన్ అంబెస్సీ హైకమీషనర్ తో మాట్లాడి ధనంత్ పనిచేస్తున్న కంపెనీ నుంచి మలేషియా గవర్నమెంట్ నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి కుటుంబాన్ని ఆదుకునే విధంగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.నరసింగరావు మాట్లాడుతూ మలేషియా హైకమిషనర్ తో ,కేంద్రమంత్రితో రాజ్యసభ ఎంపి జీవీఎల్ నరసింహారావు గారు మాట్లాడి ధనంత్ మృత దేహాన్ని త్వరగా గంగవరం చేరడానికి విశేష కృషి చేసినందు ఎంపీ జీవీఎల్ కి గంగవరం ప్రజలు తరపున ధన్యవాదాలు తెలిపారు . కార్యక్రమంలో స్థానిక నాయకులు పెంటయ్య పేర్ల వెంకటేష్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్ రాజు ఎమ్మెల్సీ అభ్యర్థికి తిప్పల నాగిరెడ్డి ప్రచారం

గాజువాక, (విశాఖ సమాచారమ్): ఈ రోజు ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికలు సందర్భంగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి గారి ఆధ్వర్యంలో గాజువాక వై సీ పీ ముఖ్యనాయకులుతో వై సీ పీ అభ్యర్థి శ్రీ సీతరాంజు సుధాకర్ తరుపున గాజువాక జింక్ గ్రౌండ్,వికాస్ నగర్ ఇండోర్ గ్రౌండ్, లో పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించడం జరిగింది, అనంతరం గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ,13 తేదిన జరుగు ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో వై సీ పీ చూసించిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గార్ని సీరియల్ నెంబర్ 3 కి మొదటి ప్రాధాన్యత ఓటు అత్యధిక మెజార్టీ తో గెలిపించి ఉత్తరాంధ్ర అభివుద్ధి కి విశాఖ కు పరిపాలన రాజధాని కు ఉత్తరాంధ్ర పట్టభద్రులు మద్దతుగా తెలియజేయని విశాఖ జిల్లా మరింతగా అభివృద్ధికి అవినీతి అవినీతిరహితంగా పారదర్శకంగా సేవలు అందరికి అందుబాటులో ఉంటూ ప్రభుత్వానికి కి పట్టభద్రులుకు వారధిగా నిలుస్తారని అన్నారు ఈ కార్యక్రమం లో డి సీ ఎమ్ ఎస్ చైర్మన్ పల్లా చినతల్లి కార్పొరేటర్స్ గుడివాడ అనూష, బొడ్డు నరసింహా పాత్రుడు, ఎమ్ డి ఇమ్రాన్,.మార్కుపూడి పరదేశి,వేంపాడ అప్పారావు, ,అండిబోయన లక్ష్మి ,పిట్టా రెడ్డి, గొండేశి వెంకటరమణ రెడ్డి ,,ములకలపల్లి వెంకటేష్,,అండిబోయన అప్పారావు, మద్దాల అప్పారావు, ఒలేటి నూకరాజు పువ్వులు శ్రీను, ఊరితి గణేష్,వేంపాడ పెంటయ్య రెడ్డి, ఎస్ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పక్కాగా వెబ్ కాస్టింగ్

డి.ఆర్.ఓ. పి.వెంకటరమణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రానున్న శాసనమండలి ఎన్నికలలో వెబ్ కాస్టింగ్ పక్కాగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి, ఎమ్మెల్సీ ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి పి.వెంకటరమణ సాంకేతిక సిబ్బందిని ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వెబ్ కాస్టింగ్ శిక్షణా తరగతులలో ఆయన మాట్లాడుతూ ఎటువంటి ఒత్తిడి కి గురికాకుండా పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా ఉండే విధంగా వెబ్ కాస్టింగ్ చేయాలన్నారు. సరి అయిన ప్రదేశంలో కెమెరాను అమర్చాలని, పోలింగ్ ప్రక్రియ స్పష్టంగా రికార్డు అయ్యే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ ముందు రోజే పరికరాలను పరీక్షించు కోవాలన్నారు. పారదర్శక ఎన్నికల నిర్వహణలో వెబ్ కాస్టింగ్ కూడా ఒక భాగమని గుర్తించాలన్నారు. అనంతరం బృహస్పతి ఏజెన్సీ కి చెందిన సాంకేతిక నిపుణులు శివ వెబ్ కాస్టింగ్ కు కెమెరా ఏ విధంగా అమర్చాలి కంప్యూటర్ ను ఏ విధంగా ఆపరేట్ చేయాలి మొదలైన తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి రమణమూర్తి, వివిధ కళాశాలలకు చెందిన బీటెక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉగాది ఘంటా సువర్ణ కంకణ పురస్కారం అందుకున్న డాక్టర్ మణి భూషణ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరానికి చెందిన ప్రముఖ పర్యాటక స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ మరియు టీపీ టూరిజం ఫౌండర్ మరియు అధినేత , ప్రముఖ దర్శకుడు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ మణి భూషణ్ గారికి తెలంగాణ రాష్ట్రము, హైద్రాబాద్ , హరిహర కళాభవన్ లో ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ సి వి రామన్ అకాడమి 27 వార్షికోత్సవము సందర్భంగా జరిగిన జాతీయ స్థాయి ఉగాది ఘంటా సువర్ణ కంకణ అవార్డు పురస్కారాల సంబరాల కార్యక్రమం లో భాగంగా విశాఖపట్నం కు చెందిన డాక్టర్ మణి భూషణ్ గారికి ఉత్తమ పర్యాటక ఫిలిం మేకర్ డైరెక్టర్ మరియు ప్రమోటర్ అవార్డు ను ముఖ్య అతిథి హీరో సుమన్ మరియు మరో హీరో సాయికిరణ్ ,రిటైర్డ్ జడ్జి మధుసూదన్ , ఏసిపి రామదాస్ మరియు ఆధ్యాత్మిక గురువు బ్రహ్మశ్రీ డా. శ్రీ కృష్ణ చాముండేశ్వర బ్రహ్మర్షి మరియు ప్రధాన కార్యదర్శి మహేంద్రవాడ వెంకటేశ్వరరావు తదితరుల చేతుల మీదుగా అంగరంగ వైభవంగా డాక్టర్ మణి భూషణ్ గారికి సువర్ణకంకణ ధారణ , మెమెంటో , సర్టిఫికెట్, శాలువాతో హీరో సుమన్ గారు సత్కరించి, మణి భూషణ్ చేస్తున్న పర్యాటక రంగ సేవలు ను కొనియాడి , గౌరవించారు. ఈ సందర్భంగా దర్శకుడు మణి భూషణ్ మాట్లాడుతూ ఉగాది సంబరాలు తెలంగాణ లో ప్రారంభం అవ్వడం , ఈ అవార్డు తో సత్కారం పొందడం ఎంతో భాగ్యతను సమాజం పట్ల నిర్వహించే విదంగా స్ఫూర్తిని కలిగించింది అని , రాబోయే రోజుల్లో ఉత్తమ పర్యాటక చిత్రాలు , దేవాలయాలు మన సంస్కృతి డిజిటల్ ఫిలిం రూపంలో ప్రపంచ పర్యాటకులకు అందిస్తామని , త్వరలో తెలంగాణ టూరిజం సేవలు అందరికి అందుబాటులోకి తీసుకువచ్చే సేవ డిజిటల్ టూరిజం ను హైద్రాబాద్ లో ప్రారంభం చేస్తామని మరిన్ని వివరాలకు 9848418582 హెల్ప్ లైన్ ద్వారా పర్యాటక సమాచారం ఉచితంగా పొందవచ్చు అని తెలిపారు . ఈ సందర్భంగా డాక్టర్ మణి భూషణ్ కు హీరో ఆదిత్యభూషణ్ , సీఈఓ సీతరామస్వామి ,ఎడిటర్ నీరజ , శుభాకాంక్షలు తెలియజేసారు.

ఎంపీ జీవీఎల్ కి ఘనస్వాగతం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం విమానాశ్రయంలో రాజ్యసభ ఎంపీ దక్షిణాది రాష్ట్రాల విప్ జీవీఎల్ నరసింహారావుకు బీజేపి నాయకులు ఘన స్వాగతం పలికారు ఢిల్లీ నుండి ఇండిగో విమానంలో సోమవారం ఉదయం విశాఖకు వచ్చారు. స్వాగతం పలికిన వారిలో బీజేపి గాజువాక నియోజకవర్గ కోఆర్డినేటర్ విశాఖపట్నం విమానాశ్రయం సంహారాదుల కమిటీ సభ్యులు కరణంరెడ్డి నరసింగరావు,రాష్ట్ర ప్రోటోకాల్ కన్వీనర్ రాజేశ్వరరావు ,గుంటూరు శంకర్రావు ,నల్లా పవన్ ,సుబ్రహ్మణ్యం ,వంశీ ,రోహిణి అడవి శోభారాణి తదితరులు వున్నారు.

కళాకారుల వైద్య శిబిరం విజయవంతం

వైద్య పరీక్షలు చేయించుకున్న 300 మంది కళాకారులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ స్మార్ట్ సిటీ లయన్స్ క్లబ్ , విశాఖ సంగీత కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కళాకారుల మెగా మెడికల్ క్యాంప్ విజయవంతమైంది. డాబా గార్డెన్స్ లోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో కొనసాగిన ఈ వైద్య శిబిరానికి సుమారు 300 మంది కళాకారులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. నగరానికి చెందిన ప్రముఖ వైద్యుల పర్యవేక్షణలో షుగర్, బిపి పరీక్షలతో పాటు దంత పరీక్షలు, కంటి పరీక్షలు చేశారు. అంతేకాకుండా జనరల్ ఫిజీషియన్ వైద్యులు డా. కృష్ణ హోక, సాయి లక్ష్మీ, కృష్ణ కీర్తి, ఉమా ప్రవల్లిక హాజరై అవసరమైన పరీక్షలను మందులు, కళ్లద్దాలు అందజేశారు. అనంతరం క్యాన్సర్ వైద్య నిపుణురాలు డా. శ్రీప్రభ క్యాన్సర్ వ్యాధికి గల పలు అంశాలపై ప్రసంగించారు. తొలుత స్మార్ట్ సిటీ అధ్యక్షులు ఎం. శ్రీనాథ రావు సారధ్యం వహించిన క్యాంపును లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఉషా రాజు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జోనల్ చైర్ పర్సన్ రోహిణి రాజు, క్యాబినెట్ సెక్రెటరీ యు. జానకీ దేవి, కోశాధికారి జి.ఎస్.ఎన్ రాజు, రిగర్ అడ్వజర్ ఎస్ ఎస్ ఎన్ రాజు, ఎం. విజయలక్ష్మి ఎం గోపాల్, కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షులు కొణతాల రాజు, అధ్యక్షులు మహ్మద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి చెన్నా తిరుమలరావు, ఉపాధ్యక్షులు మెలోడీ సత్యనారాయణ, జె.ఎం.ఆర్ నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే సుధాకర్‌కు శ్రీరామ రక్ష : వాసుపల్లి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డు లో సీతంరాజుసుధాకర్ గారికి మద్దతుగాఎమ్మెల్యే వాసుపల్లిగణేష్ కుమార్ గారు ఆదేశాల మేరకు సోమవారం (4)వ రోజైనా లి35వ,వార్డు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అలువన కనకారెడ్డి ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్(లక్ష్మి నగర్) ఏరియాలో వై.యస్.ఆర్.సీ.పీ బలపర్చిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ సీతం రాజు సుధాకర్‌లి గారికి మద్దతుగా ప్రచారం చేశారు. సీతంరాజు సుధాకర్ గారికి మొదటి ప్రాధాన్యత ఓటు 1 వేయాలని కోరారు.

కార్యక్రమంలో గండిబోయిన మూర్తి ,రంగల రవికుమార్, పుట్టా రాంబాబు మహమ్మద్ అలీ, కే గంగాధర్ సిహెచ్ లక్ష్మణరావు,శేఖర్, గణేష్, బందారు శ్రీనివాస్, శ్యామ్, లోకేష్, తదితరులుపాల్గొన్నారు.

వాసవి క్లబ్ వితరణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వాసవి క్లబ్ మిత్ర కేసిజిఎఫ్ అనకాపల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో కుమ్మరి వీధి మహా సందీశ్వర ఆలయంలో వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతినెల ఐదుగురు పేదలకు నెలకు ఒక్కొక్కరికి 200 రూపాయలు చొప్పున జెడ్ సి కడిమిశెట్టి రాము చేతుల మీదుగా పేదలకు పంపిణీ చేశారు వెయ్యి రూపాయలు అలా 12 నెలలు సహాయం చేయుటకు నిర్ణయించడం జరిగింది మరి వాసవి క్లబ్ అంటే సేవకు ప్రతిరూపంగా నిలిచి పేదవారికి సహాయం సహకారం కల్పించే కార్యక్రమాలను ఎన్నో చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ బందారు సతీష్ సెక్రటరీ వెంకటరమణ ట్రెజరర్ బి సతీష్ కుమార్ మరియు సీనియర్ మెంబర్స్ ఎం ఆర్ నాగేశ్వరరావు, చంద్రశేఖర్, నాగు ,మూర్తి, కృష్ణ, రాజేష్, వేణు, మరియు సభ్యులు పాల్గొనడం జరిగింది.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమప్రభ ని గెలిపించండి

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలం లో టి అజ్జాపురం పంచాయతీ జెడ్ గన్నవరం గ్రామంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పి.డి.ఎఫ్ అభ్యర్థిని డాక్టర్.కోరెడ్ల రమాప్రభని ఓటరు బ్యాలెట్ వరుస సంఖ్య 11 తిన్నగా మొదటి ప్రాధాన్యత ఓటు ట 1 ఈ వేయలని గ్రాడ్యుయేట్ ఓటర్లను కలసి తేదీ. 13-03-2023 న జరిగే ఎన్నికలలో డాక్టర్ కోరెడ్ల.రమప్రభ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ రావికమతం మండలం టి.అర్జాపురం పంచాయతీ కేంద్రంలో పరిసర ప్రాంతాల్లో గ్రాడ్యుయేట్ కలసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరడం జరిగింది.

గ్రాడ్యుయేట్స్ కి కలసి ఓటు వేయలని శాసన మండలిలో ఉపాధ్యాయ,ఉద్యోగా,కార్మికుల కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల తరుపున అటు ఉద్యోగుల,ఇటు ప్రజల గొంతు వినిపించే ఎమ్మెల్సీగా చట్టసభల్లో ఉద్యోగుల కార్మికుల హక్కులను ప్రజల సమస్యలపై శాసన మండలి లో వాణి వినిపించే డాక్టర్ కోరెడ్ల రమప్రభ ముందుంటారని మీ మొదటి ప్రాధాన్యత ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది.

ఈ ప్రచార కార్యక్రమంలో సింగరపు వలసయ్య గిరిజన సంఘ మండల కార్యదర్శి పాడి బెన్నయ్య,డోల కళ్యాణ్ కుమార్ గిరిజన సంఘం నాయకులు ప్రతినిధి బృందం పాల్గొని ప్రచారం చెయడం జరిగింది.

ఎన్నికల సామాగ్రి ప్రశాంతంగా పంపిణీ జరగాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 12న శాసన మండలి పట్టభద్రుల ఎన్నికల సామాగ్రిని పంపిణీ కార్యక్రమం ప్రశాంతంగా, సాఫీగా జరగాలని జిల్లా రెవెన్యూ అధికారి జల్లిపల్లి వెంకటరావు ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రిసెప్షన్ సెంటర్, డిస్ట్రిబ్యూషన్ వద్ద ఎన్నికల సామాగ్రి పంపిణీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన విధానంపై సోమవారం సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాలెట్ పేపర్లు పంపిణీ, పరిశీలన, బండ్లింగ్ విధానంపై దశలవారీగా వివరించారు. కౌంటర్ లు వారీగా ఎన్నికల సామాగ్రి పంపిణీ కి ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించి నియమించిన ఆయా సిబ్బంది విధులను క్రమ శిక్షణతో బాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు.అనంతరం పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయనున్న వెబ్ కాస్టింగ్ పక్కగా జరిగేందుకు తీసుకోవలసిన ముందస్తు చర్యలపై శిక్షణా అందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి ఉమా మహేశ్వర రావు, ఎన్నికల సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

పట్టభద్రులంతా మాధవ్ వెంట ఉన్నారు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతీయ జనతా పార్టీ మద్దతుతో పట్టభద్రుల స్థానానికి పోటీ చేస్తున్న పీవీఎన్ మాధవ్ విజయం ఖాయమని బీజేవైఎం స్టూడెంట్ సెల్ కన్వీనర్ అన్నారు.గోపాలపట్నం మండలం 89 వ వార్డు కొత్తపాలెం,చంద్ర నగర్,ఎల్లపువానిపాలెం,భగత్ సింగ్ నగర్,ఎల్లపువాని పాలెం గ్రామంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో అయన పాల్గొన్నారు.మునుపెన్నడూ చూడని అభివృద్ధి సంక్షేమం మోడీ ప్రభుత్వం వల్ల సాధ్యమైందని,పార్టీ బలపర్చిన పీవీఎన్ మాధవ్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గ్రాడ్యుయేట్ల ఇంటింటికి వెళ్ళి కోరారు.మోడీ పాలనకు పట్టభద్రులంతా బాసట గా నిలవాలని కోరారు బాల రోహిత్.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విద్య, వైద్య, ఉపాధి సమగ్రాభివృద్ధికై పాటుపడతా !

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): విద్యార్థుల, యువకుల, ఉద్యోగుల, ఉపాధ్యాయ, సెన్నవ, మధ్య తరగతి వర్గాల ప్రజల యొక్క సమస్యలు పరిష్కరించడంతోపాటు పార్వతీపురం మన్యం జిల్లా సమగ్ర అభివృద్ధికై శక్తి వంచన లేకుండ నిరంతరం పాటుపడతానని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రామప్రభ అన్నారు. సోమవారం పార్వతీపురం స్థానిక పుచ్చులపల్లి సుందరయ్యభవనంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోరెడ్ల రమాప్రభ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధి పబ్లిక్ సెక్టర్ పరిరక్షణకై, సిపిఎస్ రద్దుగాని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రెగ్యులరైజేషన్స్ తో పాటు గిరిజన ప్రాంతంలో రద్దు చేసిన జిఓ నంబరు మూడు పునరుద్ధరణ దానికి చట్టబద్ధత కల్పించుటకై కృషి చేస్తానని పేర్కొన్నారు. మాజీ పిడిఎఫ్ ఎమ్మెల్సీలు నిస్వార్థంగా నిజాయితీగా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్న అనేక పోరాటాలు మీకు విధితమే. నేడు రాష్ట్ర చట్టసభల్లో తరగతుల ప్రజల సమస్యలు పరిష్కారాలు చర్చకు వస్తుంది కేవలం పిడిఎఫ్ ఎమ్మెల్సీల ద్వారా మాత్రమే. ప్రభుత్వ రంగ బలోపేతం ఆఉఎన్ రద్దు ఓపిఎస్ పునరుద్ధరణ ఆఉఎన్ పెంపు సీఆర్టి గెస్ట్ ప్యాకల్టీ పార్ట్ టైం వంటి ఉద్యోగ, అధ్యాపకుల సమస్యలుఉపాధి కల్పన కనీస వేతనం నిరుద్యోగ భృతి ప్రభుత్వ సంస్థల ఖాళీల భర్తీ, కార్మిక చట్టాల సవరణ వంటి అనేక అంశాలపై ప్రజల తరపున నిజాయితీగా నిలబడి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడమే ప్రధాన ఏజెండగా పని చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధించలేదు సరి కదా మరింత వెనుకబాటులోనికి నెట్టబడిందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన చట్టాన్ని అపహాస్యం పాలు చేస్తుందని విమర్శించారు. రైల్వే జోన్ నేటికీ ఇవ్వలేదు కానీ వందేళ్ళకు పైగా చరిత్ర కలిగిన విశాఖ రైల్వే డివిజన్ ను ఎత్తివేయాలని మాత్రం నిర్ణయించిందని చాలా దుర్మార్గమని వాపోయారు. బొబ్బిలి రాజుపేట గ్రామంలో పుట్టి డాక్టరేట్ వరకు విజయనగరం విశాఖపట్నం జిల్లా విద్యాసంస్థల్లోనే విద్యను అభ్యసించానని, సామాజిక కార్యకర్తగా ఇప్పటివరకు 33,000 మంది పేద మహిళలకు స్వయంసేవకు బృందాలు ఏర్పాటు, స్కిల్ డెవలప్మెంట్, శిక్షణ 3700 మంది పేద విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ, బాలింతలకు రక్తహీనత నివారణ కార్యక్రమాలు, వృద్ధులకు ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లు 2500 మంది మహిళలకు జీవన్ ఉపాధి శిక్షణ, 17 ప్రాంతాలలో కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేపడుతున్నానని, పార్వతిపురం రంపచోడవరం చోడవరం గిరిజన ప్రాంతంలో వ్యవసాయ అభివృద్ధి కోసం అగ్రికల్చర్ కన్సల్టెంట్ గా పని చేశానని, వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ద్వారా బాలల్లో శాస్త్రీయ దృక్పథం పెంచడానికి కృషి చేస్తున్నానని పేద విద్యార్థులకు పుస్తకాలు లాప్టాప్లు ఫీజులు

రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడానికి ఆర్థిక తోడ్పాటు దాతల సహకారంతో అందిస్తున్నానని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం అనేక మంది అభివృద్ధి సంస్థలను కలుపుకొని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక శక్తి మేరకు మన అభివృద్ధి అంశాలను చట్టసభల్లో శక్తి వంచన వినిపించే వాని మనకు లేకపోవడంతో మనది అరణ్య రోదనగానే మిగిలిందని గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ ప్రాంతం నుండి గెలిచిన ప్రజా ప్రతినిధికి ఈ ప్రాంత అభివృద్ధి అసలు ఎజండలోనే లేదని, ఆఖరికి స్టీల్ ప్లాంట్ అమ్మకం నిర్ణయాన్ని కూడా సమర్థించడానికి పూనుకున్నారని ఈ నేపథ్యంలో మన ప్రాంత ప్రజల వాని తటస్థలో శక్తివంతం వినిపించడానికి ఉన్నత విద్యావంతులూగా స్టీల్ ఇన్సూరెన్స్ బ్యాంకింగ్ రైల్వే టెలికాం పోర్టు ఉద్యోగ ఉపాధ్యాయ ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థలతో సహా 250 కు పైగా సంఘాలు సామాజిక సంస్థలు ప్రజా సంఘాలు బలపరుస్తున్నటువంటి డాక్టర్ కోరెట్ల రమాప్రభ బ్యాలెట్ పేపరు 11 సీరియల్ నంబర్ ఎదురుగా ఒకటి అనే అంటే వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి. వెంకటరమణ, శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ వి. ఇందిరా, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి. రాజశేఖర్, ఉపాధ్యక్షులు, కె. రాజు, సిహెచ్ సింహాచలం పాల్గొన్నారు.

వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ గెలుపు కోసం ఎంపీపీ సూరిబాబు విస్తృత ప్రచారం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలం లో పలు గ్రామాలలో అనకాపల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు గొర్ల సూరిబాబు వైసిపి అభ్యర్థి సీతం రాజు సుధాకర్ అభ్యర్థిత్వాన్ని మద్దతు పలకాలని సోమవారం విస్తృత ప్రచార నిర్వహించారు. మారేడుపూడి, అక్కిరెడ్డిపాలెం ,గోపాలపురం, గొలగం భట్లపూడి, శంకరం, రేబాక, కోరూరు, సచివాలయం పరిధిలోగల సచివాలయాలు మండల ప్రాథమిక పాఠశాలలోని పట్టభద్రులుని వైసిఆర్సిపి పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గారికి మొదటి ప్రాధాన్యం ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ సూరిబాబు ప్రతి ఒక్క సచివాలయ ఉద్యోగులను ,ఉపాధ్యాయులను గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క పట్టభద్రులను అభ్యర్థించారు. అలాగే అధికార పార్టీ అభ్యర్థి గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సాలాపు కనకరాజు, జెర్రిపోతుల లక్ష్మి, నారపిన్ని ప్రసాదు,గొంతిన సత్యరావు పాజువతి, సలపరెడ్డి నర్సింగరావు,పసుపులేటి లక్ష్మి, రామకృష్ణ, రాపేటి

నాగేశ్వరరావు, మాటూరు సన్యాసమ్మ, సేనపతి లక్ష్మి శ్రీనివాస్. ఎంపీటీసీలు ఈగల రామనాయుడు, ముమ్మిన అప్పలనాయుడు,మంత్రి సంతోషం సత్తిబాబు, కొరుకొండ అచ్చయ్యమ్మ, మజ్జి వెంకట అప్పారావు, పెద్దాడ రామ్ శంకర్, వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధి కారణాలు కనిపెట్టాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): కిడ్నీ వ్యాధి కేసులు నమోదుకు గల కారణాలను ఖచ్చితంగా కనుగొనాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ను కోరారు. సీతానగరం మండలం పెద్దంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నిడగల్లు గ్రామ మండల పరిషత్ పాఠశాలలో నిర్వహించిన కిడ్నీ స్క్రీనింగ్ మెడికల్ క్యాంప్ ను సోమవారం సందర్శించారు. విశాఖ పట్నం ఆంధ్రా మెడికల్ కళాశాల నిపుణులైన రాపిడ్ రెస్పాన్స్ బృందం నిర్వహిస్తున్న స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించారు. అక్కడ కొంత మంది కిడ్నీ బాధితులు, కిడ్నీ లక్షణాల అనుమానితులతో మాట్లాడారు. ఆరోగ్య పరంగా ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో కిడ్నీ వ్యాధి కేసులు, ప్రభలుటకు గల కారణాలను, అనుమానిత లక్షణాలు ఉన్న రోగుల నుండి స్క్రీనింగ్ పరీక్షలను నిపుణులైన బృంద సభ్యులతో నిర్వహించి నివేదిక అందజేయాలని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డా.బగాది జగన్నాథ రావును కలెక్టర్ ఆదేశించారు. మెడికల్ క్యాంప్ కు వచ్చిన వారితో మాట్లాడుతూ కిడ్నీ వ్యాధి అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఎవరూ ఆందోళన చెందవద్దని, నివేదిక వచ్చిన అనంతరం తక్షణ చర్యలు చేపడతామని వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో రాపిడ్ రెస్పాన్స్ టీమ్ సభ్యులు - నెఫ్రాలజిస్ట్ డా. రత్న ప్రభ, జనరల్ ఫిజిషియన్ డా.పి.విజయ కుమార్, మైక్రో బయాలజిస్ట్ డా.ఎమ్.మంజుల, సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్ డా.ఎమ్.కల్యాణి, అర్ బి ఎస్ ప్రాజెక్టు అధికారి డా. ధవళ భాస్కర్ రావు, ఎన్.ఎస్.ప్రసాద్ పట్నాయక్, వైద్య అధికారులు, సి.హెచ్.సి వైద్యులు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

సైక్లింగ్ తో ఆరోగ్యం మెరుగు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): వాకింగ్, సైక్లింగ్ చేయడంతో ఆరోగ్యం మెరుగుపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సోమవారం స్థానిక ఆర్ సి ఎం స్కూల్ వద్ద జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సైక్లింగ్ మారథాన్ ర్యాలిని జిల్లా కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. ఆర్ సి ఎం స్కూల్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ఆరోగ్యంపై అవగాహన ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఉరుకులు, పరుగుల జీవితం లో ఆరోగ్యం మెరుగుపడేందుకు వ్యాయామానికి కొంత సమయం కేటాయించాలన్నారు. సైక్లింగ్ చేయడం వలన శారిక శ్రమ తోపాటు శరీరంలోని సక్రమంగా రక్త ప్రసరణ వ్యవస్థ పనిచేయుట ఉపకరిస్తుందని అన్నారు. మానసిక ఒత్తిడి, దీర్ఘకాలిక జబ్బులకు దూరంగా ఉండేందుకు జీవన శైలిలో మార్పు, మంచి ఆహార నియమాలను

అలవరుచుకోవాలని సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా, బగాది జగన్నాథ రావు మాట్లాడుతూ హెల్త్ ఇండియా లో భాగంగా సైక్లింగ్ అనేది ఏరోబిక్ వ్యాయామని శారీరక శ్రమ వలన హైపర్ టెన్షన్, మధుమేహం, కేన్సర్, గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక జబ్బులకు దూరంగా ఉండవచ్చన్నారు. ఆయుష్మాన్ భారత్ కింద గుర్తింపు కార్డులు కల్పించి ఎస్ సి డి కేసులను ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో గుర్తించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా,బి.వాగ్దేవి, జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్.డి.వి.రమణ, డి ఐ ఓ టి.జగన్మోహన్ రావు, ఐ సీడీ ఎస్ ఇంచార్జి ప్రాజెక్ట్ డైరెక్టర్ కేతి రెడ్డి విజయ లక్ష్మి, వైద్యులు, రెడ్ క్రాస్ చైర్మన్ మంచుపల్లి శ్రీరాములు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు, రెడ్ క్రాస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఖైదీలకు ఉచిత దంత పరీక్షలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సీఐఐ యంగ్ ఇండియన్స్ విశాఖపట్నం చాప్టర్, గీతం డెంటల్ కాలేజి, హాస్పటల్ సంయుక్తంగా విశాఖపట్నం సెంట్రల్ జైలులో "నేషనల్ కాన్స్-ఎండో డే" సందర్భంగా దంత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించాయి. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ కన్జర్వేటివ్ డెంటిస్ట్రీ అండ్ ఎండోడాంటిక్స్ ఏటా మార్చి 5ని కాన్స్ - ఎండో డేగా జరుపుకుంటుంది. ప్రజల్లో నోటి ఆరోగ్యం గురించి అవగాహన కల్పించడానికి వారోత్సవాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నోటి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఖైదీలకు చికిత్స అందించడం, బడుగు బలహీనవర్గాలకు సంరక్షణ అందించడమే ఈ ఆరోగ్య శిబిరం లక్ష్యం. గీతం డెంటల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ డిఎస్ రాజు, కన్జర్వేటివ్ డెంటిస్ట్రీ అండ్ ఎండోడాంటిక్స్ డిపార్టుమెంట్ హెడ్ డాక్టర్ శిరీష, హెల్త్ చైర్ డా. శ్రావణి సంధ్య, చాప్టర్ చైర్ జగపతి రాయ్ కొడాలి, చాప్టర్ కో-చైర్ హర్ష నందన్, యంగ్ ఇండియన్స్ హెల్త్ చైర్ డా.శ్రావణి, వైజాగ్ యంగ్ ఇండియన్స్ సభ్యులు, ఖైదీలు సూపరింటెండెంట్ ఎస్.రాహుల్, నరేష్ ఓరుగంటి, సుప్రజ తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో ఇరవై మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ డెంటల్ విద్యార్థులు, సీనియర్ వైద్యులు పాల్గొని రెండు వందల మందికి పైగా ఖైదీలను పరీక్షించారు. ఈ సందర్భంగా డా. శ్రావణి సంధ్య మాట్లాడుతూ సమాజ ఆరోగ్యం సమిష్టి బాధ్యత అని, ఇందులో మనందరి పాత్ర ఉండాలని సూచించారు.

సింహాచలం కొండ గిరిజన కాలనీలో శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ తల్లి అమ్మవారి గుడి నిర్మాణ శంకుస్థాపన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం గ్రామీణ సింహాచలం కొండ గిరిజన కాలనీ :- నేటి ఉదయం సింహాచలం కొండ ఏరియాలోని గిరిజన కాలనీలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి సింహాచలం కొండ మరియు పరిసర గిరిజనుల సంక్షేమ సంఘం మరియు ఆత్మ తృప్తి చారిటబుల్ ట్రస్ట్ బృందం పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమానికి దాతగా వచ్చినటువంటి గౌరవనీయులు అచ్చయ్య గారు టిఎం టు విశాఖపట్నం పార్టు అధారిటీ మరియు ఏబీయూసీ వైస్ ప్రెసిడెంట్ అమ్మవారికి గుడి కట్టడానికి కోసం పదివేల 116 రూపాయలు విరాళాలు ఇచ్చినారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంఘ అధ్యక్షులు అంబిడి రాజయ్య

మాట్లాడుతూ అచ్చయ్య గారు లాంటి భక్తులు దాతలు ఉండడం వల్లే ఈ రకమైన కార్యక్రమాలు జరుగుతున్నాయని వారి దాతృత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ అలాగే ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్న సంఘ సెక్రెటరీ గారు సన్యాసి రావు, కోశాధికారు తలారి జానకి రావు, సరంగి గ్రేడ్ వన్ ఫోర్ ట్రస్ట్, గోవిందా, సూపరింటెండెంట్ సింహాచలం దేవస్థానం,కాశీ నూకరాజు జాయింట్ సెక్రెటరీ, మంగా కేశవరావు, మూడు కొమ్ములు బులుసు వెంకటరమణమూర్తి గారు (వైజాగ్ సింహం) వెంకటరమణ, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, పాల్గొన్నారు. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపి తదుపరి అలయానికి సంబంధించినటువంటి బేస్మెంట్ వేయడం జరిగినది కాలనీలోని ప్రతి ఒక్కరూ అడ మగ అందరు కలిసి ఈ కార్యక్రమం పాలు పంచుకొనడం జరిగినది.

విద్యావంతుడు చిరంజీవిని గెలిపించుకుందాం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు కు మద్దతుగా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టి రామకృష్ణ కొట్టి రాంబాబు భాష్యం స్కూల్, ఆంధ్ర బ్యాంక్ మెయిన్ రోడ్డు స్టాప్, ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశానికి తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసన బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొని ఉపాధ్యాయులకు విద్యావంతుడు ప్రతిభ గల వ్యక్తి ఎంతోమందిని విద్యావంతులను చేసిన చిరంజీవినీ ఎమ్మెల్సీగా గెలిపించినట్లయితే ఉపాధ్యాయ ఉద్యోగ నిరుద్యోగ సమస్యలను పెద్దల సభలో మాట్లాడి పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని మీ అమూల్యమైన ఓట్లు బ్యాలెట్ పేపర్లో 1 సంఖ్య వేసి గెలిపించవలసిందిగా నాగ జగదీశ్ అభ్యర్థించారు. ఈనెల 13వ తేదీన జరుగు ఎన్నికల్లో చిరంజీవి రావు గెలిపించి వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో కుప్పిలి జగన్, మల్ల శివన్నారాయణ ,బెల్లాల శ్రీనివాసరావు ,దూలం ప్రసాద్ ,బుద్ధ భువనేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దిశ యాప్ మరియు 10వ తరగతి విద్యార్థులకు గైడ్ లైన్ క్లాసులు

అరకులోయ, (విశాఖ సమాచారమ్): ఈరోజు అరకువేలి మండలం కొత్త బల్లు గుడ హైస్కూల్లో దిశ యాప్ గురించి అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ జిడి బాబు గారు మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ సంతోష్ గారు తో నిర్వహించి విద్యార్థులకు దిశ యాప్ గురించి అవగాహన కల్పించి మరియు ముఖ్యంగా 10వ తరగతి పిల్లలకు గైడ్ లైన్ క్లాసులో నిర్వహించి మరియు పిల్లలు కు పబ్లిక్ పరీక్షలు ఉన్నందున పిల్లలు చదువుకునే విధానం గురించి పిల్లలు బాగా చదువుకొని మంచి మార్కులు తో పాస్ అవుటకు ఏ విధంగా చదువుకోవాలని సూచనలు సలహాలు శ్రీ సీఐ గారు మరియు ఎస్ఐ గారు ఇవ్వడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ గారు స్కూల్ సిబ్బంది మరియు ఐడబ్ల్యూ ప్రకాష్ గారు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

ఉచిత దంత వైద్య శిబిరంకు విశేష స్పందన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం పరమేశ్వరి పార్కుసెంటర్లో సోదర సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ప్రపంచ దంత సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సుజాత డెంటల్ క్లినిక్ సౌజన్యంతో ఉచిత దంత వైద్య పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ కాండ్రేగుల జయవీర్ ప్రకాష్ పర్యవేక్షణలో 100 మంది కి ఉచితం గా వైద్యాన్ని అందించారు..దంత సంరక్షణ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు ను ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో సోదర సంక్షేమ సమితి వ్యవస్థాపకుడు కొణతాల పూర్ణ చంద్రరావు,కాండ్రేగుల నూక సత్యనారాయణ, సరగడం భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు గ్రామ దేవతల పండుగలు

పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ మండలంలో పరవాడ, తానం, దేశపాత్రునిపాలెం, నాయుడుపాలెం, ముత్యాలమ్మ పాలెం గ్రామ. దేవతల పండుగ మంగళవారం నిర్వహిస్తున్నారు. పరవాడ శ్రీ శ్రీ పైడిమాంబ అమ్మవారి పండుగ ఏర్పాట్లను ఉత్సవ కమిటీ దగ్గరుండి పరిచయవేక్షిస్తున్నారు .భక్తుల సౌకర్యార్థం ఆలయం వద్ద బారికెడ్ లను, గ్రామమంతా విద్యుత్ అలంకరణ, ఆలయానికి పుష్పాలంకరణ చేపట్టారు. పలు చంద సంస్థలు ఆలయ వద్ద భక్తులకు ఉచిత ప్రసాదాలు అందజేస్తున్నట్లు కమిటీ తెలిపారు. అది సోమ మంగళవారాల్లో పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక విజయాలకి అద్దం పట్టే అంతర్జాతీయ మహిళా దినోత్సవం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం వాసవి ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం మార్చి 8న మహిళా దినోత్సవాన్ని జరుపుకునే క్రమంలో పార్వతీపురం నియోజకవర్గం కేంద్రంలో గల పురపాలక సంఘంలో వాసవి ఆర్యవైశ్య సంఘం, వాసవీ ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో మహిళలు అంతా కలిసి ఎమ్మెల్యేకి ఘనంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా లక్కీ డ్రా తీసి గెలుపొందిన మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రోత్సాహకాలు అందించి అభినందించడం జరిగింది. అనంతరం వాసవి ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులలో ముఖ్యులకు ఎమ్మెల్యే చేతులు మీదుగా ఘనంగా సత్కరించి అందరికీ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా సంఘం సభ్యులు మహిళ యొక్క గొప్పతనం, వారి ప్రాముఖ్యతను గూర్చి తెలియజేస్తూ నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలలో విజేతలగా నిలిచిన బృందాలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8 న జరుపుకొంటున్న విశయం అందరికీ తెలిసిందే నని, ఆరోజు ముఖ్యంగా మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక విజయాలను గౌరవించడం కోసం ఇది విస్తృతంగా నిర్వహిస్తారు అని తెలిపారు. ఈ రోజు లింగ సమానత్వం, పునరుత్పత్తి హక్కులు, మహిళలపై హింస, మహిళలకు సమాన హక్కులు మొదలైన ముఖ్యమైన సమస్యలపై ఎక్కువగా చర్చిస్తూ మహిళలను పురుషులుతో సమానంగా భావించినప్పుడే మనం సామాజికంగా అభివృద్ధి చెందుతాయి అని పురుషులు అంతా కూడా తమ భాగస్వామిని గౌరవించాలని ఎమ్మెల్యే పిలుపు ఇచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం విభిన్న థీమ్‌తో జరుపుకుంటారు అని అలానే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈఏడాది 2023 యొక్క థీమ్ ఇప్పటికే నిర్ణయించారు అని అది ఆవిష్కరణ సాంకేతికతలో లింగ సమానత్వం గా పెట్టారు అనారు. తమ హక్కుల కోసం పోరాడిన ముఖ్యమైన మహిళలందరినీ ఆ రోజు స్మరించుకోనే గొప్ప దినం అని తెలిపారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని చరిత్ర గురించి తెలుపుతూ శతాబ్దానికి పైగా ఈ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు అని, 1908లో 15,000 మంది మహిళలు ఇతర కొన్ని విషయాలతో పాటు మెరుగైన వేతనం,

ఓటు హక్కును డిమాండ్ చేస్తూ న్యూయార్క్ నగరం గుండా కవాతు చేశారు అని, 1910లో, జర్మనీలోని సోషల్ డెమోక్రటిక్ పార్టీకి 'మహిళా కార్యాలయం' నాయకురాలిగా ఉన్న క్లారా జెట్కిన్ అనే మహిళ, మహిళల డిమాండ్‌ల కోసం ఒత్తిడి చేసేందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆలోచనను ప్రవేశపెట్టింది అని గత చరిత్రను తెలియజేస్తూ 17 దేశాల నుండి 100 మందికి పైగా మహిళలతో జరిగిన సమావేశం ఏకగ్రీవ ఆమోదంతో జెట్‌కిన్ సూచనను ఆమోదించింది అని 1911లో మొదటిసారిగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపు కొన్నారన్నారు. 1913లో, అంతర్జాతీయ మహిళా దినోత్సవం తేదీని మార్చి 8కి మార్చి ప్రతి సంవత్సరం అదే రోజున నిర్వహిస్తుండటం ఆనవాయితీగా వస్తోంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేసినందుకు అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఇండుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, వాసవీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, సభ్యులు, మహిళా సంఘం సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్స్ లో జ్యోతిరావు పూలే విగ్రహాలను ఏర్పాటు చేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీల అభ్యున్నతకు నిరంతరం కృషి చేసిన బీసీల మార్గదర్శి అయిన జ్యోతిరావు పూలే విగ్రహాలను అన్ని జిల్లాల హెడ్ క్వార్టర్ లో నిలువెత్తు విగ్రహాలనను రాష్ట్ర ప్రభుత్వము ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా ఓబీసీ జాతీయ అధ్యక్షులు పోతల. ప్రసాద్ నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీనియర్ బీసీ నేతలు ఆడారి కుమారస్వామి, పినబోయిన. అప్పారావు యాదవ్, వనం. అచ్చిం నాయుడు.. కుంచ్రపు .సత్య ,కే యం నాయుడు తదితర నేతలు సీఎం ని కలిసి కోరారు. విశాఖలో ముఖ్యమంత్రిని కలిసిన అనంతర0 ఆలిండియా ఓబీసీ జాతీయ అధ్యక్షులు ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓబిసి కమిటీ తీర్మానం ప్రకారం రాష్ట్రంలో

అన్ని జిల్లాల హెడ్ క్వార్టర్స్ లో జ్యోతిరావు పూలే నిలువెత్తు విగ్రహాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని వినతిపత్రం ద్వారా కోరారు. ఈ విధానాన్ని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర ముఖ్యమంత్రులను కూడా కలిసి ఆ రాష్ట్రాల్లో జ్యోతిరావు పూలే విగ్రహాలని ప్రభుత్వాన్ని నిధులతో ఏర్పాటు చేయాలని, కొన్ని జిల్లాల్లో బీసీ నేతలు ముందుకు వస్తే వారికి అనువైన స్థలాన్ని విగ్రహం ఏర్పాటు చేసుకొనుటకు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. దీనిపై జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ దీనిపై అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. బీసీలకు ఉపయోగపడే విధముగా ముఖ్యమంత్రి సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని కోరుతూ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన గ్లోబల్ సబ్మిట్ కార్యక్రమంలో 13 లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకొచ్చిన సీఎం గారికి ధన్యవాదములు తెలుపుతూ బీసీలకు ఎక్కువ స్థాయిలో ఉద్యోగాల్లో అవకాశం కల్పించాలని అన్ని కంపెనీలలో 50% రిజర్వేషన్ తో బీసీలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కమిటీ ముఖ్యమంత్రిని కోరారు.

స్థానిక సమస్యలపై ముఖ్యమంత్రికి వినతి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గత రోజు నగరంలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ అనంతరం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని విశాఖపట్నం వైసీపీ పార్లమెంటరీ పార్టీ మహిళా అధ్యక్షురాలు, ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ అల్గనైజేషన్ జాతీయ ఉపాధ్యక్షురాలు శ్రీమతి పీలా నాగ వెంకటలక్ష్మి లాంఛనంగా కలిశారు. స్థానిక సమస్యలు. అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి జగన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉత్తరాంధ్ర విప్ తిరుమల తిరుపతి దేవస్థానం అధ్యక్షుడు వైవీ సుబ్బారెడ్డి, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

రమాప్రభకు స్టీల్‌ప్లాంట్ కార్మిక సంఘాలు మద్దతు

పోస్టర్ ఆవిష్కరణ

గాజువాక, (విశాఖ సమాచారమ్): 250 ప్రజా సంఘాల ప్రతినిధులు ఆమోదించిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కొరెడ్ల రమాప్రభ విజయాన్ని ఆకాంక్షిస్తూ నేడు స్టీల్ ప్లాంట్ లోని స్టార్ జంక్షన్ వద్ద మద్దతు ఇస్తున్న కార్మిక సంఘాలతో గోడపత్రులను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలను పిడిఎఫ్ అభ్యర్థులు మాత్రమే ప్రస్తుతం మరియు భవిష్యత్తు లో పని చేస్తారని అందుకే వారికి మద్దతు తెలియజేస్తూ వారి అభ్యర్థిత్వాన్ని గెలిపించాలని ఆయన అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్సీగా ఉన్న బిజెపి అభ్యర్థి విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తన స్వరాన్ని విప్పిన సందర్భాలు లేవని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలోని మిగిలిన రాజకీయ పక్షాలు తమ అవసరాల నేపథ్యంలోనే ఈ పోరాటానికి చిత్తశుద్ధి లేని మద్దతు ఇస్తున్నాయని ఆయన వివరించారు. కనుక ఈ నేపథ్యంలో మన వాణిని వినిపించడం కోసం పిడిఎఫ్ అభ్యర్థి అయిన డాక్టర్ కొరెడ్ల రమాప్రభ కి మొదటి ప్రాధాన్యత ఓటు తో బలపరచాలని ఆయన అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో స్టీల్ కార్మిక సంఘాల ప్రతినిధులు జె రామకృష్ణ, రామ్ కుమార్, డివి రమణారెడ్డి, బి కామేశ్వరరావు, కర్ర ప్రకాష్, ఎన్ కృష్ణారావు, డేవిడ్, స్టీల్ సిఐటియు ప్రతినిధులు బి అప్పారావు, పి శ్రీనివాసరాజు, పి నీలకంఠ రావు తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): వై సి పి ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి.ఏ.పి.టిడ్కో, చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ వారి పర్యటనలో భాగముగా వై.ఎస్.ఆర్.సి.పి.పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ సీతానగరం మండలం, నిడగల్లు బూర్జ గ్రామ పెద్దలు మాజీ యం.పి.పి. ప్రసాద పాత్రుడు,మాజీ సర్పంచ్ గజాపు మంగమ్మ మరియు వెంకట నాయుడు గార్లతో కలిసి గ్రాడ్యుయేట్ ఓటర్లతో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది ,ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా నిర్వహిస్తున్న శాసనమండలి ఎన్నికలలో భాగంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యములో అమలు చేయబడిన అనేక సంక్షేమపథకాలు ముఖ్యంగా విద్య మీద ప్రభుత్వం చేస్తున్న కృషిని సామాజిక అభివృద్ధి కొరకు ప్రభుత్వము నుండి అందిస్తున్నటువంటి తోడ్పాటును ప్రచార కార్యక్రమాలలో సవివరముగా విద్యావంతులు మరియు గ్రాడ్యుయేట్ ఓటర్లకు వివరిస్తూ విద్యావంతులు ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీగా నామినేషన్ సమర్పించిన సీతం రాజు సుధాకర్ ని రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించే విధముగా కృషి చేయాలని కోరడం జరిగింది, మొదటి ప్రాధాన్యత క్రింద క్రమం వాట్ 1 గా సీతంరాజు సుధాకర్ పేరు ఎదురుగా వేసి అదేవిధముగా గ్రాడ్యుయేట్ ఓటర్లు అందరికీ కూడా అవగాహన కల్పిస్తూ అత్యధిక మెజారిటీతో విజయం సాధించేలా అందరూ కలిసి సహకరించాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గాజుపు వెంకటనాయుడు రాయిపల్లి అరుంధమ్మ సర్పంచ్కుక్కుక్కుమ్మనాయుడు ,ప్రసాదరావు ,శ్రీనివాసరావు ,ఉరిటిఅప్పలనాయుడు,రమేష్ ,సింహాచలం ,శ్రీను ఆలయ కమిటీ ఛైర్మన్ ఇతర విద్యార్థి సంఘాల ప్రతినిధులు, గ్రాడ్యుయేట్ ఓటర్లు,గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనముగా ఉచిత వైద్య సేవలు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతిపురం మన్యం జిల్లా, పార్వతిపురం మండలం పెదమరికి పంచాయతీ కొత్త చందలింగి, పాత చందలింగి గ్రామాలలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ మంచివల్లి శ్రీరాములు, ప్రధాని కార్యదర్శి బి. నాగభూషణరావు ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు ఘనముగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ ప్రసూతి నిపుణులు డాక్టర్ యాళ్ల పద్మజ చిన్న పిల్లల వైద్య నిపుణులు యాళ్ల రజిని ప్రియ వచ్చియున్నారు. గర్భిణీలకు, మహిళలకు, చిన్నపిల్లలకు, మునలి వారితో పాటు అందరికీ వైద్య తనిఖీ నిర్వహించి రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది. ఆ గిరిజన గ్రామాలలో ఎక్కువమంది మహిళలు, పిల్లలు, ప్రజలు రక్తహీనతో బాధపడుతున్నట్లు గుర్తించడం జరిగింది. దీనికి డాక్టర్ పద్మజా తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక్కరు మంచి ఆహారం తినాలని, మీరు పరిశుభ్రంగా ఉండాలని, చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా పరచాలని సూచించారు. ఆ యా గ్రామాలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంబంధించిన 60 హైజనిక్ కిట్స్ ఇవ్వడం జరిగింది. ఆయా గ్రామ ప్రజలందరికీ దుప్పటలను, టవలను, చీరలను, చిన్న పిల్లలకు డ్రస్సులను, యువతి యువకులకు డ్రస్సులను ఇవ్వడం జరిగింది. చిన్నపిల్లల చదువు కోసం 25 పలకలు, బలపాలు ఇవ్వడం జరిగింది. అలాగే ప్రతి ఒక్కరికి బిస్కెట్ల ప్యాకెట్లను ఇవ్వడం జరిగింది. కోఆధికారి పెంటపాటి సూర్యరావు చేతుల మీదుగా ప్రతి ఒక్కరికి నువ్వండలు, పప్పు ఉండల ప్యాకెట్లను ఇవ్వడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు బోటు రామకృష్ణ, బోటు అప్పల నరసయ్య, తాడి రమేష్, గెంబలి గణేష్, కోఆధికారి పెంటపాడు సూర్యరావు చెరుకురు జగదీశ్వర రావు, ముని సాయి, చుక్క చంద్రరావు, వెంకటరమణ, హరినాథ లక్ష్మణరావు, స్వచ్ఛంద కార్యకర్తలు, జిల్లా కోఆర్డినేటర్ యమ్మల జనార్దన రావు పాల్గొన్నారు.

కొబ్బరి నీళ్లు తాగితే ఎండ వేడే కాదు.. అనారోగ్యాలూ దూరం

వేసవికాలం స్టార్ట్ అయ్యింది. ఇప్పటికే.. భానుడి భగభగలు మొదలయ్యాయి. మండే ఎండల వల్ల.. గొంతు ఎండిపోతుంది, డీహైడ్రేషన్, అలసట, నిస్సత్తువ, తలనొప్పి వంటి సమస్యలు వేధిస్తూ ఉంటాయి. వేసవి తాపం తట్టుకోవడానికి.. బెస్ట్ రిఫ్రెషుమెంట్ డ్రింక్.. కొబ్బరి నీళ్లు. కొబ్బరి నీళ్లు తాగితే.. డీహైడ్రేషన్, ఎండ వేడిని తగ్గడమే కాదు.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని అంటున్నారు.

ఈ పోషకాలు ఉంటాయి.. కొబ్బరి నీళ్లలో 94 శాతం నీరు ఉంటుంది, కొవ్వు చాలా తక్కువగా ఉంటుంది. 250 ml కొబ్బరి నీటిలో 9 గ్రాముల పిండి పదార్థాలు, 3 గ్రాముల ఫైబర్, 2 గ్రాముల ప్రోటీన్, 10 శాతం - విటమిన్ సి, 15 శాతం - మెగ్నీషియం, 17 శాతం - మాంగనీస్, 17 శాతం - పొటాషియం, 11 శాతం సోడియం, 6 శాతం కాల్షియం ఉంటాయి.

శరీరాన్ని డిటాక్స్ చేస్తాయి.. కొబ్బరి నీళ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది, ఇది మీ శరీరం నుంచి అదనపు నీటిని, వ్యర్థ పదార్థాలను తొలగిస్తుంది. కొబ్బరి నీళ్లలో యాంటీఆక్సిడెంట్లు కూడా మెండుగా ఉంటాయి, ఇవి కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

జీర్ణక్రియకు మేలు చేస్తుంది.. కొబ్బరి నీరు కడుపుని శాంతపరుస్తుంది. ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది. కొబ్బరినీళ్లు జీర్ణక్రియకు మేలు చేస్తుంది. మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది. కొబ్బరి నీళ్లలో మంచి మొత్తంలో ఎలక్ట్రోలైట్స్, విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఎసిడిటీతో బాధపడేవారు కొబ్బరి నీళ్లు తాగితే.. ఉపశమనం లభిస్తుంది. కొబ్బరినీళ్లలోని అల్కలీన్ గుణాలు.. ఎసిడిటికి చెక్ పెడతాయి. ఇవి pHను బ్యాలెన్స్ చేస్తాయి.

ఇమ్యూనిటీ బూస్ట్ అవుతుంది.. కొబ్బరి నీళ్లలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఫ్రీ రాడికల్స్‌తో సమర్థవంతంగా పోరాడగలవు. ఇది మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది, అనేక అంటువ్యాధులు, ఇన్ఫెక్షన్స్ నుంచి మిమ్మల్ని రక్షిస్తుంది. కొబ్బరి నీళ్లలో ఉండే యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మెండుగా ఉంటాయి. వీటిలో రైబోఫ్లేవిన్, థయమిన్, నియాసిన్, పైరిడాక్సిన్ విటమిన్లు, ఫోలేట్స్ ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తాయి.

గర్భిణులకు మంచిది.. గర్భిణులు.. కొబ్బరి నీళ్లు తాగితే మంచిదని నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి నీళ్లలో ఉండే.. విటమిన్ బి9 కడుపులో బిడ్డ ఎదుగుదలకు తోడ్పడుతుంది. ప్రెగ్నెన్సీ సమయంలో ఎక్కువగా వేధించే.. జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. కొబ్బరి నీళ్లలోని పొటాషియం హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది.

షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది.. షుగర్ పేషెంట్స్.. కొబ్బరి నీళ్లు తాగితే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయనే అపోహలో ఉంటారు. కానీ, కొబ్బరి నీళ్లు రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి శరీరంలోని అధిక లవణాలను తొలగిస్తాయి. కొబ్బరి నీళ్లలోని మెగ్నీషియం ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అదనంగా, ఇది టైప్ 2 డయాబెటిస్, ప్రీడయాబెటిస్‌లో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది.

గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.. కొబ్బరి నీరు తాగడం వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుందని 2008లో జరిగిన ఓ అధ్యయనం స్పష్టం చేసింది. ఈ అధ్యయనంలో ఎలుకలుకు.. కొవ్వులు, కొలెస్ట్రాల్ అధికంగా ఉండే.. ఆహారాన్ని అందించారు. వీటికి అదే మొత్తంలో కొబ్బరి నీళ్లు ఇచ్చారు. 45 రోజుల తర్వాత వాటిని పరీక్షించగా... కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలు తగ్గినట్లు గుర్తించారు. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల రక్తప్రసరణ వ్యవస్థ అదుపులో ఉంటుంది. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయి. కొబ్బరి నీళ్లు హైపర్‌టెన్షన్‌ను తగ్గిస్తుందని 2005లో జరిగిన ఓ అధ్యయనం తెలిపింది.

జంక్ ఫుడ్ ఎక్కువగా తింటున్నారా..? క్యాన్సర్ ముప్పు పెరుగుతుంది

మీకు పిజ్జా, బర్గర్లు, ప్యాకేజ్ ఫుడ్స్ అంటే చాలా ఇష్టమా.. అయితే మీకో బ్యాడ్ న్యూస్. జంక్ ఫుడ్, కూల్ డ్రింక్స్ ఎక్కువగా తినే వారు క్యాన్సర్ బారిన పడి మరణించే ప్రమాదం ఎక్కువగా ఉందని ఓ అధ్యయనం తెలిపింది. బ్రిటన్‌లో 1,97,000 మందిపై నిర్వహించిన అధ్యయనంలో ఈ ఈ విషయం వెల్లడైంది. వీరిలో ఎక్కువ మంది యువకులు, మహిళలు, కుటంబ చరిత్ర లేని వారు ఎక్కువగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. అధ్యయనం ప్రకారం, మహిళల్లో ఎక్కువగా అండాశయ క్యాన్సర్ వస్తోంది. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దేను జరుపుకుంటారు. కాన్సర్ గురించి అవగాహన పెంపొందించడానికి, దాని నివారణ, గుర్తింపును, చికిత్సను ప్రోత్సహించేందుకు ప్రపంచవ్యాప్తంగా దీన్ని నిర్వహిస్తున్నారు. క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధి. దీని భారిన పడటం కంటే.. నివారించడం ఎంతో ఉత్తమం. అయితే.. మనం తీసుకునే కొన్ని ఆహార పదార్థాలు.. మనల్ని క్యాన్సర్ మహమ్మారి నోటిలోకి నెట్టివేస్తున్నాయని స్పష్టం చేసింది.

అండాశయ క్యాన్సర్ ముప్పు 19% పెరుగుతుంది..! ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తినడం వల్ల ఏడైనా క్యాన్సర్ వచ్చే ప్రమాదం 2% , అండాశయ క్యాన్సర్ వచ్చే ముప్పు 19% పెరుగుతుంది.

మరణం ముప్పు 6% పెరుగుతుంది..! జంక్ ఫుడ్, ప్రాసెస్ ఫుడ్ తింటే.. క్యాన్సర్‌తో మరణించే ప్రమాదం 6% పెరుగుతుంది. అండాశయ క్యాన్సర్ కారణంగా.. మరణించే ప్రమాదం 30% పెరుగుతుంది.

ఇవి క్యాన్సర్ ప్రమాదం పెంచుతాయి.. అల్ట్రా-ప్రాసెస్ ఆహార పదార్థాల లిస్ట్‌లో ఫ్రెంచ్ ఫ్రైస్, సోడా, కుకీలు, కేక్‌లు, స్వీట్స్, డోనట్స్, ఐస్ క్రీం, సాస్‌లు, హాట్ డాగ్‌లు, సాసేజ్‌లు, ప్యాక్ చేసిన సూప్‌లు, ఫ్రోజెన్ పిజ్జాలు, ఫాస్ట్ ఫుడ్ , ఫ్రైడ్ ఫుడ్ ఉంటాయి. ఈ ఆహారాల రుచి పెంచడానికి, ఎక్కువ రోజులు నిల్వ ఉండటానికి.. వీటిలో కెమికల్స్, ప్రిజర్వేటివ్స్ వేస్తూ ఉంటారు. అలాగే ఈ ఆహార పదార్థాల్లో చక్కెర, ఉప్పు, మైదా శాతం కూడా ఎక్కువగా ఉంటుంది. వీటి కారణంగా ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అల్ట్రా-ప్రాసెస్ చేయబడిన ఆహారం క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల.. క్యాన్సర్ మాత్రమే కాకుండా ఊబకాయం, గుండెపోటు, స్ట్రోక్, టైప్ 2 డయాబెటిస్, మరణం కూడా పెరుగుతుందని స్పష్టం చేశాయి.

ఈ ఆహారం తీసుకోండి..

తాజా కూరగాయలు.. తాజా కూరగాయలు, పండ్లలో పోషకాలు నిండి ఉంటాయి. ముఖ్యంగా.. ముదురు రంగు కూరగాయలు, పండ్లు తినడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్ల నుంచి రక్షణ లభిస్తుంది. ముదురు ఆకుపచ్చ, ఎరుపు, నారింజ రంగు కూరగాయలు, పండ్లు తీసుకోండి. బెర్రీలు, ఆకు కూరలు, క్రూసిఫెరస్ కూరగాయలు (క్యాబేజీ, కాలీఫ్లవర్, బ్రోకలీ) లో యాంటీఆక్సిడెంట్లు, పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి మీ డైట్‌లో చేర్చుకుంటే.. క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుంది.

తృణధాన్యాలు.. తృణధాన్యాలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. తృణధాన్యాలలో లిగ్నాన్స్, యాంటీఆక్సిడెంట్‌లు, సపోనిన్‌లు ఉంటాయి.. ఇవి క్యాన్సర్ కణాలతో పోరాడతాయి.

నట్స్.. నట్స్ తినడం వల్ల.. కొన్ని రకాల క్యాన్సర్ వచ్చే ప్రమాదం తక్కువగా ఉంటుందని పరిశోధనలో తేలింది. రోజు నట్స్ తింటే.. కొలొరెక్టల్, ప్యాంక్రియాటిక్, ఎండోమెట్రియల్ క్యాన్సర్ల నుంచి రక్షణ లభిస్తుంది. బాదం, వాల్‌నట్స్‌లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

పసుపు.. పసుపులోని కర్క్యుమిన్ రొమ్ము క్యాన్సర్ రాకుండా అడ్డుకోగలదని అధ్యయనాలు చెబుతున్నాయి. అందుకే క్రమం తప్పక దాన్ని ఆహారంలో మితంగా తీసుకోవాలి.

సిట్రస్ పండ్లు..

సిట్రస్ పండ్లలో విటమిన్ సి, కెరొటినాయిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

గ్రీన్ టీ: గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్‌లు మెండుగా ఉంటాయి. ఇవి అన్నవాహిక, పూపరితిత్తులు, నోటి, పాంక్రియాటిక్ క్యాన్సర్‌ను అడ్డుకుంటుంది. ఇందులోని పాలీఫెనాల్స్ కొత్త కణాలను భర్తీ చేస్తాయి.

గుండెపోటుకు కారణమయ్యే కొలెస్ట్రాల్‌ను సహజంగా తగ్గించుకోవడానికి తినాల్సిన ఆహారాలు...!



కొలెస్ట్రాల్ రక్తంలో కనిపించే మైనపు పదార్థం మరియు మీ శరీరంలో ఆరోగ్యకరమైన కణాలను నిర్మించడంలో సహాయపడుతుంది. అయితే కొలెస్ట్రాల్ పెరిగితే అది రకరకాల గుండె జబ్బులకు కారణమవుతుంది. మీ కొలెస్ట్రాల్ పెరగడంతో, ధమనులు రక్త ప్రవాహంతో మూసుకుపోతాయి, ఇది అన్ని గుండె జబ్బులకు మూల కారణం. కొలెస్ట్రాల్ సమస్యలు పెరగడానికి ప్రధాన కారణాలలో ఒకటి సరైన ఆహారం మరియు అనారోగ్యకరమైన జీవనశైలి.

సహజంగా కొవ్వును తగ్గించడంలో మీకు సహాయపడే అనేక రకాల ఆహారాలు ఉన్నాయి. జంక్ మరియు కొవ్వు పదార్థాలను పరిమితం చేయడం ముఖ్యం. ఒకవి శరీరంలోని కొవ్వును తగ్గించడంలో ఆహారం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అధిక కొలెస్ట్రాల్ ఉన్న వ్యక్తి కాల్చిన వస్తువులు, పాల ఉత్పత్తులు, మాంసాలు, బాగా వేయించిన మరియు ప్రాసెస్ చేసిన ఆహారాలు వంటి ఆహారాలకు దూరంగా ఉండాలి.

తృణధాన్యాలు అవి ఫైబర్ మరియు ఇతర ముఖ్యమైన పోషకాల యొక్క గొప్ప వనరులు, ఇవి రక్తపోటును నియంత్రించడంలో మరియు ఆరోగ్యకరమైన హృదయాన్ని నిర్వహించడానికి సహాయపడతాయి. శుద్ధి చేసిన ధాన్యాలలో పోషకాలు తక్కువగా ఉంటాయి మరియు మొత్తం ఆరోగ్యానికి మరియు గుండెకు ప్రమాదకరం, కాబట్టి వాటిని నివారించండి.

తక్కువ కొవ్వు ప్రోటీన్ లీన్ మాంసం, చర్మం లేని చికెన్, చేపలు, తక్కువ కొవ్వు పాల ఉత్పత్తులు మరియు గుడ్డు ప్రోటీన్ యొక్క ఉత్తమ వనరులలో కొన్ని. ఉదాహరణకు, కొన్ని చేపలలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి ట్రైగ్లిజరైడ్స్ అని పిలువబడే రక్తంలోని కొవ్వులను తగ్గించడంలో సహాయపడతాయి. వాల్‌నట్స్ మరియు సోయా బీన్స్ దీనికి మంచి వనరులు. గుడ్లు ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్‌కు మంచి మూలాలు అయితే, ఇటీవలి పరిశోధనలు అవి కొలెస్ట్రాల్ స్థాయిలను ప్రభావితం చేయవని సూచిస్తున్నాయి.

కూరగాయలు పండ్లు మరియు కూరగాయలలో కూడా ఫైబర్ అధికంగా ఉంటుంది మరియు కొన్ని రకాల ఫైబర్ మీ కొలెస్ట్రాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఫైబర్ కొంత కొలెస్ట్రాలను జీర్ణాశయం నుండి రక్తప్రవాహంలోకి శోషించకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. బీన్స్, బఠానీలు మరియు కాయధాన్యాలు వంటి చిక్కుళ్ళు ముఖ్యంగా ఈ రకమైన ఫైబర్ అధికంగా ఉంటాయి. వీటికి మంచి ఆహారాలు చిలగడదుంపలు, పంకాయ, పంకాయ, బ్రోకలీ, యాపిల్స్, స్ట్రాబెర్రీలు మరియు ప్రూనే.

గింజలు అసంతృప్త కొవ్వుల యొక్క మంచి మూలాలు మరియు సంతృప్త కొవ్వులలో తక్కువగా ఉంటాయి, ఈ కలయిక మీ కొలెస్ట్రాలను నియంత్రించడంలో సహాయపడుతుంది. వాటిలో ఫైబర్ కూడా ఉంటుంది, ఇది కొంత కొవ్వును గట్ నుండి రక్తప్రవాహంలోకి శోషించకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. ఇది మాత్రమే కాదు ఇది కూడా. ప్రోటీన్, విటమిన్ ఇ, మెగ్నీషియం, పొటాషియం, సహజ మొక్కల స్టెరాల్స్ మరియు ఇతర మొక్కల పోషకాలు మీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.

వోట్స్ మరియు బార్లీ వోట్స్ మరియు బార్లీ బీటా-గ్లూకాన్ అని పిలువబడే ఒక రకమైన ఫైబర్‌తో కూడిన ధాన్యాలు - ఆరోగ్యకరమైన ఆహారం మరియు జీవనశైలిలో భాగంగా ప్రతిరోజూ 3 గ్రాముల బీటా-గ్లూకాన్ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. మీరు బీటా-గ్లూకాన్ తిన్నప్పుడు, అది గట్‌లోని కొవ్వు పిత్త ఆమ్లాలతో బంధించే జెలెను ఏర్పరుస్తుంది. ఇది మీ రక్తంలోకి గట్ నుండి శోషించబడిన కొలెస్ట్రాల్ మొత్తాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. మీ కాలేయం మీ రక్తం నుండి ఎక్కువ కొలెస్ట్రాల్ తీసుకోవాలి, ఇది మరింత పిత్తాన్ని తయారు చేస్తుంది, ఇది మీ రక్త కొలెస్ట్రాల్‌ను కూడా తగ్గిస్తుంది.

ఆరోగ్య నూనెలు ఆలివ్ ఆయిల్ మరియు అవాల నూనెలు అసంతృప్త కొవ్వును కలిగి ఉన్న నూనెల యొక్క ఆరోగ్యకరమైన రూపాలు మరియు కొలెస్ట్రాలను తగ్గించడంలో సహాయపడతాయి. కొబ్బరి నూనె మరియు పామాయిల్‌ను నివారించండి, ఇవి ఇతర కూరగాయల నూనెల వలె కాకుండా, సంతృప్త కొవ్వులో అధికంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో కీలకం అనారోగ్యకరమైన కొవ్వులను తీసుకోవడం నివారించడం. తక్కువ వెన్న, చీజ్ మరియు సంతృప్త లేదా శుద్ధి చేసిన నూనెలను తీసుకోండి. హైడ్రోజనేటెడ్ నూనెలను నివారించండి. బదులుగా, చేపలు మరియు అవిసె గింజలు వంటి ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉండే ఆహారాన్ని ఎంచుకోండి.

సోయా సోయాబీన్స్ మరియు టోఫు మరియు సోయా మిల్క్‌తో తయారు చేసిన ఆహారాన్ని తినడం కొలెస్ట్రాలను తగ్గించడానికి శక్తివంతమైన మార్గం. రోజుకు 25 గ్రాముల సోయా ప్రోటీన్ (10 ఔన్సుల టోఫు లేదా 2 1/2 కప్పుల సోయా పాలు) తీసుకోవడం వల్ల LDL 5% నుండి 6% వరకు తగ్గుతుంది. బీన్స్‌లో ముఖ్యంగా కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అవి శరీరం జీర్ణం కావడానికి కొంత సమయం పడుతుంది. బరువు తగ్గడానికి ప్రయత్నించే ఎవరికైనా బీన్స్ ఉపయోగకరమైన ఆహారం. కిడ్నీ బీన్స్, గార్బన్జోస్, బఠానీలు మొదలైన చిక్కుళ్ళు రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను గణనీయంగా తగ్గిస్తాయి.

బీపీ భయంతో ఉప్పులేని వంట తింటున్నారా?

ఆహారంలో అధిక మొత్తంలో ఉప్పు శరీరంలో సోడియం మొత్తాన్ని పెంచుతుంది, దీని కారణంగా రక్తపోటు పెరుగుతుంది. అధిక రక్తపోటు గుండె సంబంధిత వ్యాధులతో పాటు అనేక ఇతర వ్యాధులకు కారణం అవుతుంది. ఆహారంలో ఉప్పు అధికంగా ఉండటం వల్ల ఊబకూడం సమస్య కూడా పెరుగుతుంది. దీని కారణంగా, ఎముకలు సన్నబడటం ప్రారంభిస్తాయి. ఇది బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. శరీరంలో సోడియం అధికంగా ఉండటం వల్ల పెద్దప్రేగు క్యాన్సర్, అస్తమా కిడ్నీ వ్యాధి వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది.

మన శరీరానికి ఎంత ఉప్పు అవసరం ?

శరీరంలో నీటి పరిమాణాన్ని నియంత్రించడానికి మనకు సోడియం అవసరం. సోడియం మెదడు నుండి శరీరంలోని ఇతర భాగాలకు ఇతర అవయవాల నుండి మెదడుకు సమాచారాన్ని మార్పిడి చేయడంలో కూడా సహాయపడుతుంది. అలాగే, కండరాలు సాఫీగా పనిచేయడంలో సోడియం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కానీ సోడియం అధికంగా తీసుకుంటే, శరీరంలో నీటి పరిమాణంలో పెరుగుదలకు దారితీస్తుంది. ఇది ఆరోగ్యానికి ప్రమాదకరం.

సోడియం తక్కువైతే ఏమి జరుగుతుంది ?

వేసవి కాలంలో అధిక చెమట, తరచుగా వాంతులు లేదా అతిసారం కారణంగా శరీరంలో ఉప్పు లోపం ఏర్పడుతుంది. ఉప్పు లోపం వల్ల అలసట, డీహైడ్రేషన్, లో బీపీ, కండరాల తిమ్మిరి కండరాల బలహీనత ఏర్పడవచ్చు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడానికి, శరీరంలో సోడియం మొత్తాన్ని నియంత్రించడం అవసరం, కానీ మీరు అకస్మాత్తుగా ఉప్పు తినడం మానేయడం కూడా అంత మంచిది కాదు. మీ ఆహారంలో ఉప్పు మొత్తాన్ని క్రమంగా తగ్గించండి.

ఉరగాయలు, కెచప్, కేక్, ప్రాసెస్డ్ వెన్న, చీజ్, బిస్కెట్లు, సూప్, చాక్లెట్ వంటి ప్యాకేజ్డ్ ఫుడ్స్ ద్వారా మన శరీరంలోకి ప్రవేశించే ఉప్పు సమస్యకు అసలు కారణం. ఈ ప్యాకెడ్ ఫుడ్స్‌లో ఉప్పు ఎక్కువగా ఉంటుంది. సాధారణంగా ప్యాకెట్లపై సోడియం క్లోరైడ్ అని రాస్తారు. సోడియం క్లోరైడ్ 1 గ్రాము అని వ్రాసినట్లయితే, దానిలోని ఉప్పు పరిమాణం 2.5 గ్రాములు అని అర్థం.

రోజుకు ఎంత ఉప్పు తినాలి?

పూర్తిగా ఆరోగ్యవంతమైన వ్యక్తి శరీరానికి ప్రతిరోజూ 6 గ్రాముల కంటే తక్కువ అంటే ఒక టీస్పూన్ ఉప్పు అవసరం, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, అధిక రక్తపోటుతో బాధపడుతున్న వ్యక్తులు రోజుకు పావు టీస్పూన్ (1600 mg సోడియం) కంటే ఎక్కువ ఉప్పు తినకూడదు. లో బీపీ ఉన్న రోగులు, వేడి లేదా తేమతో కూడిన వాతావరణంలో పనిచేసే వ్యక్తులు ఆహారంలో ఉప్పు మొత్తాన్ని పెంచాలి.

మూత్రపిండాల వ్యాధి లేదా గుండె జబ్బు ఉన్న రోగులు ఉప్పును చాలా తగ్గించాలి. ఉప్పులో పొటాషియం అధికంగా ఉండటం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది. మరోవైపు ఉప్పు లోపం వల్ల రక్తపోటు తగ్గడంతోపాటు వేసవిలో డీహైడ్రేషన్‌కు దారి తీయవచ్చు. అందుకే మీరు ఆరోగ్యంగా ఉండి, అకస్మాత్తుగా తక్కువ ఉప్పు ఆహారం తీసుకోవడం ప్రారంభిస్తే, ఇది కూడా మంచిది కాదు.

పిస్తా తింటే ఆరోగ్యానికి అద్భుత ప్రయోజనాలు

డ్రై ఫ్రూట్స్ లో పిస్తాకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఇందులోని పోషకాలు మరే ఇతర డ్రై ఫ్రూట్ లో కూడా లభించవు. ఇవి శరీరాన్ని ఇన్ఫెక్షన్స్ బారి నుండి రక్షించడానికి అలాగే మన హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి తోడ్పడుతాయి. ఫైబర్, కార్బోహైడ్రేట్లు, అమైనో ఆమ్లాలు, విటమిన్లు- A, K, C, B-6, D E, ప్రోటీన్, కాల్షియం, మాంగనీస్, ఫోలేట్ మొదలైన పోషకాలు ఇందులో ఉంటాయి కేలరీలు ఇతర డ్రై ఫ్రూట్స్ కంటే తక్కువగా ఉంటాయి.

పిస్తాను రెగ్యులర్ గా తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. పిస్తాపప్పును గింజలా తినవచ్చు లేదా పాయసం, స్వీట్లలో జోడించి తినవచ్చు. మీకు ఆకలిగా అనిపిస్తే, మీరు సాయంత్రం స్నాక్గా పిస్తాపప్పులను తినవచ్చు. పిస్తా వల్ల కలిగే పెద్ద ప్రయోజనాలను తెలుసుకుందాం.

జ్ఞాపకశక్తిని పెంచుతుంది:

ఈ రోజుల్లో వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరిలోనూ మతిమరుపు సమస్య సర్వసాధారణమైపోతోంది. రాను రాను ఈ సమస్య తీవ్రమవుతోంది. అటువంటి పరిస్థితిలో, పిస్తాపప్పుల వినియోగం ప్రయోజనకరంగా ఉంటుంది. మెదడు పనితీరును మెరుగుపరిచి, మరింత చురుగ్గా ఉండేలా చేసే పిస్తాపప్పులో ఇలాంటి మినరల్స్ చాలా ఉన్నాయి. పిస్తాపప్పు తినడం వల్ల మెదడుకు బలం చేకూరడంతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుంది.

గుండె ఆరోగ్యానికి మంచిది:

పిస్తాపప్పు తీసుకోవడం గుండె ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. రోజూ కొన్ని పిస్తాపప్పులు తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తొలగిపోయి గుండె అన్ని ప్రమాదాల నుండి బయటపడుతుంది. అందుకే ఇది హృదయానికి అనుకూలమైన ఆహారాలలో ఒకటిగా పరిగణించబడుతుంది.

క్యాన్సర్ ప్రమాదాన్ని నివారిస్తుంది:

పిస్తాపప్పు తింటే క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గితాయని చాలా పరిశోధనలు చెబుతున్నాయి. పిస్తాలో యాంటీకార్సినోజెనిక్ ఏజెంట్స్ ఉంటాయి, ఇవి క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడతాయి. అటువంటి పరిస్థితిలో, పిస్తాపప్పులు తీసుకోవడం క్యాన్సర్ ను నివారించడానికి చాలా మంచిది.

ఎముకలను బలపరుస్తుంది: ఎముకలు దృఢంగా ఉండాలంటే విటమిన్ డి, క్యాల్షియం అవసరం. ఈ రెండూ పిస్తాలో కనిపిస్తాయి. అటువంటి పరిస్థితిలో, దాని రోజువారీ తీసుకోవడం ఎముకలను బలపరుస్తుంది ఎముకలకు సంబంధించిన అన్ని వ్యాధుల నుండి ఉపశమనం అందిస్తుంది.

కంటి ఆరోగ్యం కోసం:

కళ్ళు మన శరీరంలో అత్యంత ముఖ్యమైన భాగం, వీటి ద్వారా మనం ప్రపంచాన్ని చూస్తాము. అందుకే వాటిని ఆరోగ్యంగా ఉంచడం చాలా ముఖ్యం. కంటి ఆరోగ్యం కోసం పిస్తాపప్పును ప్రతిరోజూ తినాలి. ఎందుకంటే ఇందులో A E లు ఉన్నాయి, ఇవి కళ్ళకు చాలా ఉపయోగకరంగా ఉంటాయి.

పిస్తాపప్పులు వార్మింగ్ ఎఫెక్ట్‌ను కలిగి ఉంటాయి. కాబట్టి దీనిని చలికాలంలో ఎక్కువగా తింటారు. వేసవిలో పరిమిత పరిమాణంలో దీన్ని తినండి. లేకుంటే కడుపులో వేడి పెరిగి మలబద్ధకం వంటి సమస్యలు రావచ్చు. పిస్తాపప్పులు ఎక్కువగా తినడం వల్ల మీ కిడ్నీపై కూడా ప్రభావం చూపుతుంది. అందుకే అవసరానికి మించి తినకూడదు.

విశాఖ సమాచారమ్

మంగళవారం 07-03-2023

పుత్రభిక్ష

పుత్రుడు ప్రయోజకుడు కావాలని చేసే ప్రార్థన కోరిక. ప్రపంచంలో కోరికలు కోరే భక్తులే ఎక్కువ. వరాలు అంత సులభంగా లభించవు. ముందు అర్హత సంపాదించాలి. అది తపస్సు లాంటిదై ఉండాలి.

తపస్సుకు అనేక పరీక్షలుంటాయి. ప్రలోభాలు వలలు ఉంటాయి. మనం ఏ రంగంలో ఎలాంటి కృషి చేసినా అది తపస్సుతో పోల్చదగినదై ఉండాలి.

విద్యార్థులు చదువును తపస్సుగా భావిస్తే.. ఆ కృషి తీవ్రత వేరు. అందుకు లభించే ఫలితాలు కూడా అమోఘంగా ఉంటాయి. అవి వరాలంత ఘనంగా ఉంటాయి. అవి అత్యున్నత స్థాయిలో, అత్యధిక జీతంతో పరించే ఉద్యోగాలు కావచ్చు.

సాధారణ స్థాయిలో ఆకతాయిగా ఆడుతూ పాడుతూ చదివే విద్యార్థి అత్తెసరు మార్కులతో సరిపెట్టుకోక తప్పదు. వారికి దక్కే ఉద్యోగమూ అంతే.

ఉద్యోగులు తమ పనిలో అంకితభావంతో, సంస్థ అభివృద్ధిని లక్ష్యంగా ఏకదీక్షగా కృషి చేసినప్పుడు, అది యజమాని గుర్తింపు, మెప్పును పొందుతుంది. ఉద్యోగి పదోన్నతికది పునాది అవుతుంది.

క్రీడాకారుడు తన దేహశక్తిని ద్విగుణీకృతం చేసుకుంటూ, మెలకువలు మెరుగు పరచుకుంటూ చేసే నిత్య అభ్యాసం సత్ఫలితాలు నిస్తుంది.

సాధకుడు ఆడంబరాల జోలికి పోకుండా ఆత్మానుభవం కోసం తపిస్తే, ఆత్మజ్ఞాని అవుతాడు. ఇలా అన్ని రంగాల్లో కృషి ఫలాలు కమనీయంగా ఉంటాయి.

రాయిలా పడి ఉండే సోమరికి ఎలాంటి ప్రగతీ లభించదు. రాయి కూడా తనకు తానుగా శిల్పంగా మారదు. ఉలిని నైపుణ్యంగా ఉపయోగించగల చేతులు కావాలి. ఆ చేతులు ఆ శిల మీద కదలాడాలి. అలాగే శరీరం మనసు, బుద్ధి అనే కరద్వయం కృషిలో నిమగ్నం కావాలి. అది తపోదీక్షలా ఉండాలి.

తపస్సు అనగానే కాషాయ వస్త్రాలతో, కారడవుల్లో ముక్కు మూసుకుని చేసేదిగా అనుకోనవసరం లేదు. తపస్సు మనసుకు సంబంధించింది. శరీరం కేవలం ఉపకరణం మాత్రమే. ఏ స్థితిలో ఉన్నా మనసు లక్ష్యం మీదనే లగ్నమై ఉండాలి.

మన లక్ష్యం ఉన్నతంగా, ఉదాత్తంగా ఉండాలి...!

మనం సరిగ్గా గమనించం కానీ, కృషికి పూనుకొన్నాక మనలో నిద్రాణంగా ఉన్న అమోఘ శక్తులు ఒక్కొక్కటిగా ఆవిష్కృతమవుతాయి. శాస్త్రజ్ఞుల పరిశోధనలన్నీ దీర్ఘ తపస్సులే. ఫలితాలన్నీ అంతర్యామి వరాలే..!

ప్రాపంచిక పరిధుల్ని దాటి, మనసు జ్ఞానభూమిలోకి ప్రవేశించగానే అనేక అద్భుత సత్యాలు పలకరిస్తాయి. అవి ఎప్పటి నుంచో అక్కడే ఉన్నాయి. వాటిని శోధించడంలోనే ఆలస్యం జరిగింది. ఇంకా ఎన్నో అద్భుత సత్యాలు ఆకాశంలోని నక్షత్రాల్లా, సంజీవనీ మూలికల్లా కాంతులీనుతూ ఉంటాయి. అవన్నీ జ్ఞాన సంపదలు. ఎంతో తపనతో గానీ లభ్యం కావు. అసలు తపస్సు అంటేనే అనంతమైన తపన.

తపన పరమాత్మ కోసమే అయినప్పుడు ఆయన వరాలివ్వడానికి సిద్ధంగా ఉంటాడు. మనం ఏమి కోరాలి...?ఆయన అనంతుడు. అన్నీ అనంత పరిమాణంలో ఉంటాయి. నచికేతుడు యమధర్మరాజును 'ఆత్మజ్ఞానం' వరంగా అడిగినప్పుడు, అనేక ప్రలోభాలతో మోహితుణ్ని చేయాలని ప్రయత్నిస్తాడు. చివరకు నచికేతుడే గెలుస్తాడు.

కుంతీదేవి శ్రీకృష్ణ పరమాత్ముడి మాయనుంచి రక్షణను, అనన్య భక్తిని వరంగా కోరుతుంది. ఇలాంటి వరాలు కోరేవారు ఎంతో ధన్యులు. ఈ వరాలు ఎంత గొప్పవో అర్థం చేసుకుంటే, మనం కూడా అవే కోరతాం. ఎందుకంటే, అవి కోరినాక ఇక కోరదగిన వరాలు ఏమీ ఉండవు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

టెండరు ప్రకటన నెం. eT-HQ-WAT-02-2023, తేదీ. 01.03.2023

పని పేరు: సీనియర్ డివిజనల్ ఇంజనీరు / HQ / వాల్తేరు వారి పరిధిలో (1) ప్రస్తుతం ఆస్ట్ర్ మరియు పాలీ కార్పెట్ బంప్ వాల్ F క్యాబిన్ రిజిగ్నేషన్లను ఎత్తు పెంచుటకు ప్రతిపాదన మరియు నేపల్ (డిపోస్) గోర్ మరియు ఎల్క్రిక్ లోకో షెడ్, విశాఖపట్నం పర్యవసన భాగపై స్థలం పర్ల గేట్లతో గోర్ నిర్మించుట. (2) ఎల్క్రిక్ లోకోషెడ్ / విశాఖపట్నం యొక్క లైను నెం. 9 పర్ల ప్రస్తుతమున్న సర్వేను బ్యాలస్ట్రిస్ట అరగా SMGR టెస్ట్ రూమ్ కొరకు ప్రతిపాదన. (3) డీజిల్ లోకోషెడ్/ విశాఖపట్నం పర్ల మనిలోయిస్ పనులు అరగా డీజిల్ లోకోషెడ్, విశాఖపట్నంలకు సంబంధించిన SWARF క్యాలియాంగ్ కొరకుబంగోర్లు చేయుట మరియు కొత్త పిట్ లేదా లేక్ యొక్క మందు భాగములు కాంక్రీట్ ఎప్రాన్ మరియు పిట్ చేంజ్ జీ పంచు బాక్స్ కొరకు RCC బేస్, పాతపిట్ పిట్ లేక్ నుంచి ప్రస్తుత BT రోడ్డుకు అనుసంధానమైన మరియు గాన్రైజ్ యార్డు నుంచి BT రోడ్డుకు అనుసంధానమైన CC రోడ్లకు మరమ్మతులు డీజిల్ లోకో షెడ్/విశాఖపట్నం యొక్క ప్రైట్ స్టాండ్ పిట్స్ కొన్ట్రక్షన్. (4) సీనియర్ సెక్షన్ ఇంజనీరు/వర్క్స్/డీజిల్ లోకో షెడ్ వారి పరిధి నందు డీజిల్ లోకో/విశాఖపట్నం యొక్క 26 ఫైర్ నందు ప్రస్తుతమున్న స్టీం వెలింగ్ గల సైజ్ (7.0x 6.0M) వినరగల యొక్క బ్యాలన్స్ పనులు మరియు (5) సీనియర్ సెక్షన్ ఇంజనీరు/వర్క్స్/ఆర్డీ/ఆర్టీ/ సెక్షన్ నందు మాలకొండ ఏరియా మరియు మన్యం కాలనీలు రెండు అరగా నందిని స్టేషన్ క్వార్టర్సు మరియు రిపేరు అరగా పైప్లమ్పు కారిడరు, తేమబాలిక గోర్లు మరుగు నీటి పైపు లైనులు, సంపలు, కాలువలు సంపర్కపు గోర్లు పర్లిన నంటి వారీగే రిపేరు మరియు (6) సీనియర్ సెక్షన్ ఇంజనీరు/ వర్క్స్ / MPM / వాల్తేరు సెక్షన్లలోని మర్రుపాలెం కాలనీ నందు బాలీ లెట్స్, మెడికేషన్ షెల్ఫ్ క్వార్టర్ మొదలే పైకి నుండి గ్రౌండ్ ఫ్లోరుకు బాలీ లాపాలెటి మరియు కేసిపి నందే వారీ నుంచి కారుంబ రియుత్రించుటకు మెడికేషన్ షెల్ఫ్స్ యొక్క బ్యాలన్స్ పనులు.

సుమారు పని లిలువ: ₹1,33,59,764.05, బయానా: ₹2,16,800/-.

పని పూర్తి చేయు కాలము: 08 (ఎనిమిదు) నెలలు.

టెండరు మూగించవు తేదీ మరియు సమయము: 23.03.2023 కు 1330 గంటలు.

టెండరు: సంబంధించిన మాన్యువల్ అర్హత ఇ-టెండర్లకు సంబంధించిన వివరాలు / కొటేషన్ / ఫ్యాక్ట్ షీట్ ఉన్నదుంగా తదు సంస్థ లిటర్ హెడ్స్ పైన, సంతకంలోగో అందుబాటు మరియు జీతి లంగోలను చదువుకు. అర్హి లాన్ మూల్యతలో అర్హత చెల్లుబాటు కావడానికి వివరణలు మరియు పని లలాంటి వివరాలు తేదీలంగానే తిరస్కరించబడతాయి. పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు కాన్క్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్సైట్ నందు లభ్యమవుతుంది.

సూచన: పత్రికలోగా టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించిన పత్రిక మూల్యం/సవరణలు కోసం టెండరు మూగించు తేదీకి 15 (పదిహేను) రోజుల ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సంబోధియుమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్) వాల్తేరు

PR-1055/N/22-23

ఎమ్మెల్యే అభ్యర్థి రమా ప్రభ కు ప్రజా సంఘాలు మద్దతు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పి.డి.యస్ డాక్టర్ కొరెడ్ల. రమప్రభల కు ప్రజా సంఘాలు మద్దుతు ప్రకటించాయి. సోమవారం స్థానిక ఎంటీయూసీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశం లో ఎంటీయూసీ అనకాపల్లి జిల్లా కన్వీనర్ కోన. లక్ష్మణ, అఖిల భారత వ్యవసాయ & గ్రామీణ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి పి. ఎస్. అజయ్ కుమార్,సామాజిక హక్కుల వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు రాజన్న దొరబాబు, ఏపీ k. కౌలు రైతు సంఘం ఏ బాలకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సరాల.శెట్టి. సత్యనారాయణ, ఎల్ఐసి ఏజెంట్ కుమార్, ఆర్టీసీ రిటైర్డ్ సంఘం అధ్యక్షులు విత్తనాల పోతురాజు, ఏఐఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫణీంద్ర, ఏఐటీయూసీ నాయకులు ఈశ్వరరావు, ఎమ్మి. శ్రీను, సిఐటి యు నాయకులు చలపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరోద్యోగ యువత, కార్మిక,ఉద్యోగ, ఉపాధ్యాయ, సమస్యలు పరిష్కారం ఒక్క ఏ డి ఎఫ్ అభ్యర్థితోనే సాధ్యం అని, అన్నారు.

దేశంలో పారిశుధ్యం, ద్రవ్య వ్యర్థాల నిర్వహణపై కేంద్ర మంత్రివర్యులతో కాన్ఫరెన్స్‌లో బూడి

దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్): భారత ప్రభుత్వ జల శక్తి, తాగునీరు , పారిశుధ్య మంత్రిత్వ శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో దేశం లోని సంబంధిత అన్ని రాష్ట్రాల మంత్రులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి బూడి ముత్యాలనాయుడు. తారువలోని క్యాంప్ కార్యాలయం నుండి అయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముత్యాలనాయుడు మాట్లాడుతూ.. సుస్థిర సమగ్రవంతమైన ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ పరుశుభ్రత ఏర్పాటు కై 4,729 గ్రామాలను ప్రకటించామని, చెత్త నుండి సంపద కేంద్రాలలో భాగంగా గ్రామల్లో 10,499 చెడ్డు నుండి 81.1 శాతం ఘనవ్యర్థాల నిర్వహణ, చెత్త సేకరణ వాహనాల ద్వారా జరుగుతుందని, అదే విధంగా మరుగు నీటి శుద్ధి కోసం తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారాలను అవలంబించదానికి గ్రామాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది, 607 ప్రాంతాల్లో మరుగు నీటి శుద్ధి యూనిట్లు ఏర్పాటుకు ప్రభుత్వం 83.62 కోట్లు మంజూరు చేయగా త్వరలోనే వాటి పనులు ప్రారంభించడం జరుగుతుందని మంత్రి అన్నారు.

ఏప్రిల్ 2022 నుంచి ఇప్పటి వరకు SNA ఖాతా నుంచి 123.99 కోట్ల రూపాయలు ఖర్చు చేయగా 83.34 కోట్లు బ్యాలన్స్ అందుబాటులో ఉందని వెల్లడి చేశారు. గ్రామీణ పారిశుధ్యం కోసం 15వ ఆర్థిక సంఘం, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సమన్వయంతో కేంద్ర ప్రభుత్వం 1163.40 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయగా అందులో 80% నిధులు వినియోగించామని స్పష్టం చేశారు. జిల్లా, మండల పరిషత్, గ్రామపంచాయతీలకు ప్రత్యేక బ్యాంక్ ఖాతాలు తెరిచి వాటిని ఏపీఎఫ్‌ఎమ్మెస్ విధానం ద్వారా నిధులు చెల్లింపులు జరిగేలా చూస్తున్నామని అన్నారు.

మేధోశక్తిని నిరంతరం మెరుగుపరచుకోవాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విద్యార్థులు తమ మేధో శక్తిని నిరంతరం మెరుగుపరచుకోవాలని ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు అన్నారు. సోమవారం ఉదయం ఏయూ టిఎల్ఎస్ సభామందిరంలో ఉన్నత విద్య మండలి నిర్వహించిన జోనల్ స్థాయి క్విజ్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞాపకశక్తికి పరీక్షగా క్విజ్ పోటీలు నిలుస్తాయన్నారు.విశ్లేషణాత్మక ఆలోచనలకు ఈ పోటీలు స్థానం కల్పిస్తాయన్నారు. విద్యార్థులు ఆత్మస్థైర్యంతో, స్ఫూర్తినింపే విధంగా పోటీలలో పాల్గొనాలన్నారు. విద్యార్థులు తమ జ్ఞానాన్ని పెంచుకుంటూ, కాలాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ పోటీ పడాలన్నారు.

కార్యక్రమ అధ్యక్షులు ఆచార్య ఏ.నాగ హనుమాన్ మాట్లాడుతూ 40 గ్రూపులుగా 80 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొంటున్నారన్నారు. విద్యార్థులకు వర్సిటీ ప్రాంగణంలో వసతి, భోజన సదుపాయాలు కల్పించామన్నారు. పోటీ తత్వాన్ని పెంపొందించే విధంగా పోటీల నిర్వహణ జరుగుతోందన్నారు.

ఉన్నతవిద్యమండలి అధికారి ఏ.ఆర్ నగేష్ మాట్లాడుతూ మూడు రీజియన్‌లలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఏటిలో విజేతలైన వారికి రాష్ట్రస్థాయి పోటీలకు అవకాశం కల్పిస్తామన్నారు.

కార్యక్రమంలో వోడల్ ఆఫీసర్ శ్రీధర్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ తదితరులు ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు.

తాట గరువు హై స్కూల్ కు స్పోర్ట్స్ వస్తువులు సాయం

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 10వ వార్డు తాట గరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని లేడీస్ సర్కిల్ ఇండియా వారు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సంబంధించిన వాలీబాల్ ఫుట్బాల్, షటిల్ టెన్నికాయిట్ స్కిప్పింగ్ రోప్స్ నెట్ మొదలగు వస్తువులు పాఠశాలకి పాఠశాల ప్రధానోపాధ్యాయిని చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులు స్పోర్ట్స్ ఐటమ్స్ చూసి చాలా ఆనందించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని జ కె డి భవాని , శ్వేత జోషి, చైర్ పర్సన్ శుభ, హైమ, ఆస్తా బజాజ్ వైస్ప్రెసిడెంట్ ,నిషా కుమ్మా, భావన వైస్ప్రెసిడెంట్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉంటేనే చదువులో రాణిస్తారని హైమావతి విద్యార్థుల్ని ప్రతిరోజు ఆటపాటలతో ఆనందంగా గడపాలని ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు.

గృహ సారథులు కుటుంబాలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమస్యలు పరిష్కరించాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం పురపాలక సంఘం 12వ వార్డు సచివాలయం పరిధిలో గల 23, 24వ వార్డుల గృహ సారుదులతో ప్రత్యేక సమావేశమై వారి యొక్క విధి విధానాల గురించి తెలిపి దిశానిర్దేశం ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేసారు.పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో గల వార్డు సచివాలయంల వారీగా గృహ సారదులతో వరుస పరిచయ సమీక్ష కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్న స్థానిక ఎమ్మెల్యేఅలజంగి జోగారావు సోమవారం నాడు టౌన్ ప్రాంతంలో రెడ్డి వీధిలో వైసీపీ నాయకుల నివాసం వద్ద 12వ వార్డు సచివాలయం నకు చెందిన 23%డ%24వ వార్డుల కన్వీనర్లు, గృహ సారథులు మరియు కార్యకర్తలతో కలిసి నిర్వహించిన గృహసారదుల పరిచయ వేదిక కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొని గృహ సారథులను ఒక్కొక్కరిని పరిచయం చేసుకొని వారి వివరాలను అడిగి తెలుసుకుని వారి యొక్క బాధ్యతలను, విధి విధానాలను పార్టీ అభివృద్ధిలో వారి భాగస్వామ్యం పై కూలంకుషంగా వివరించడంతో పాటు ఈనెల 18వ తేదీ నుంచి గృహ సారథులు అంతా ఇంటి ఇంటికి వెళ్లి నిర్వహించ బోయే "జగన్ అన్నే మా భవిష్యత్తు" ప్రచార కార్యక్రమం నిర్వహణపై అనుసరించాల్సిన విధి విధానాలపై వారికి సవివరంగా వివరించడం జరిగినది.పార్వతీపురం పురపాలక సంఘంలో వార్డు సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు మీ మీ పరిధిలో గల ప్రతీ ఇంటి ఇంటికి వాలంటీర్లు సహకారంతో వెళ్లి వారి యొక్క అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం, అలానే ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను కూడా వివరించడంతో పాటుగా ప్రత్యేకంగా వారికి ఈ మూడన్నరేళ్ళ కాలంలో అందచేసిన సంక్షేమ పథకాలను వివరించి ప్రతీ కుటుంభం నుంచి ప్రజలందరి పూర్తి మద్దతు కోరుతూ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ని మళ్లీ సీఎం గా గెలిపించు కోవాలని అందుకు వారి దీవెనలు అందిస్వాలి అని కోరారన్నారు. రానున్న కాలంలో వైసీపీ పార్టీని మరింత బలోపేతం చేస్తూ వచ్చే ఏడాది రానున్న 2024 సాధారణ ఎన్నికల్లో వైసిపి పార్టీ ఘన విజయం సాధించడమే ప్రధాన కర్తవ్యంగా చేసుకుని సీఎం వైఎస్ జగన్ ని మళ్లీ సీఎం గా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క కార్యకర్త, నాయకులపై కలదు అని అందుకు ముందుగానే పార్టీ శ్రేణర్ అంతా సమాయత్తం అవ్వాలి అని మరీ ముఖ్యంగా రానున్న కాలంలో పార్టీ కార్యక్రమాలలో పోరుగా పాల్గొనాలి అని ఎమ్మెల్యే కేడర్ కు దిశా నిర్దేశనం చేయడం జరిగినది.ఈ పరిచయ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, కౌన్సిలర్లు మంత్రి ఉమామహేశ్వర, వార్డు కన్వీనర్లు అకుల శ్రీనివాసరావు, బి ఆదినారాయణ, తాడ్డి శంకర్రావు, ఎం తవిటి నాయుడు, మంత్రి ఉపేంద్ర, అర్బిఎస్ కుమార్, బి సురేష్, వార్డు గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యమ్ఎల్‌సీ ఎన్నికల నిర్వహణకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): యమ్ ఎల్ సి ఎన్నికల నిర్వహణకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేపడుతున్నట్లు సహాయ రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి అన్నారు. స్వర్ణ భారత స్టేడియం లో జరుగుతున్న ఏర్పాట్లను సహాయ రిటర్నింగ్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లు, పోలింగ్ తరువాత మెటీరియల్ స్ట్రాంగ్ రూమ్స్ లో భద్ర పరచడం, కౌంటింగ్ ఏర్పాట్లు గురించి అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అదే విధంగా కౌంటింగ్ సమయంలో ఎన్నికల పరిశీలకులకు, పోటి లో పాల్గొన్న అభ్యర్థులకు, ఏజెంట్ లకు, చేపట్టే సదుపాయాల గురించి అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.

సిసి కెమెరాల ఏర్పాటు, ఎన్నికల సామగ్రి పంపిణీ మరియు కౌంటింగ్ సమయంలో సహాయం ఏవిధంగా అందించాలి అనే విషయం పై అధికారుల తో చర్చించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డిఓ లు హుస్సేన్ సాహెబ్, బాన్సర్ రెడ్డి, సింహాచలం స్పెషల్ డిప్యూటి కలెక్టర్ రామలక్ష్మి, నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటి కలెక్టర్ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ శ్యామ్ ప్రసాద్, సూపరింటెండెంట్ రామారావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వేసేవిని రిఫ్రెష్ చేయడానికి 7 అప్ సూపర్ డూపర్ రిఫ్రెషర్ మరియు రక్షిక మందన్నతో సిద్ధంగా ఉండండి

న్యూఢిల్లీ, (విశాఖ సమాచారమ్): అప్పుడు సీన్ , సుదూరంలోని హిమానీ నదానికి మారుతుంది. అక్కడ , ప్రతి నీటి బొట్టు , సృజనాత్మకంగా ఆహ్లాదాన్ని సూచిస్తూ, మంచుతో కప్పబడిన పర్వతాల మీదుగా ప్రయాణించి, రక్షిక పట్టుకున్న బాటిల్ అమె నోటి దగ్గరగా వచ్చినప్పుడు రక్షిక దగ్గరగా వస్తుంది. ఇక్కడ 7 అప్ బాటిల్, ఓ అయస్కాంతంలా పనిచేస్తూ , మీరు ఎక్కడ ఉన్నా, తాజా దనాన్ని మీ వైపుకు తీసుకు వస్తుంది. ఈ నీటిబొట్టు, ఓ భారీ రిఫ్రెషమెంట్ బబుల్‌గా ఒక్క సెకనులోనే భారీగా మారుతుంది. రక్షిక బాటిల్ తెరువగానే, ఈ రిఫ్రెషమెంట్ బబుల్ అమె వైపు మరింత వేగంగా దూసుకువస్తుంది. షాప్‌కీపర్, ఆ తరువాత ఏం జరుగుతుందో ఊహించినట్లుగా, రిఫ్రెషమెంట్ బుడుగ వస్తున్న దిశగా ఓ గొడుగును తెరుస్తాడు. మార్కెట్ మధ్యలో ఆ బుడగ రక్షిక మీదుగా పగిలిపోతుంది. నీటిలో అమె తడిసిముద్దయినట్లుగా మారుతుంది. తద్వారా 7అప్ యొక్క ప్రతి గుటకతో పాటుగా తీసుకువచ్చే రిఫ్రెషమెంట్ అనుభూతిని ప్రదర్శిస్తుంది. ఈ చిత్రం, 7అప్ బాటిల్‌ను, దాని సూపర్ డూపర్ రిఫ్రెషింగ్ స్థానాన్ని చూపుతుంది.

ఈ నూతన ప్రచారం గురించి పెప్సికో ఇండియా, స్ఫేవర్స్ అండ్ ఎనర్జీ, సీనియర్ మార్కెటింగ్ డైరెక్టర్, నసీబ్ పురి మాట్లాడుతూ "రిఫ్రెషమెంట్‌కు మించి మా విభాగం నుంచి వినియోగదారులు కోరుకునేది ఏమీ ఉండదు. ఈ నూతన ప్రచారంతో, మేము 7అప్ బ్యాగ్‌ను రిఫ్రెషమెంట్ కథనంలో కేంద్రంగా ఉంచాము.

స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మహిళల ఆర్థికాభివృద్ధి, ఉపాధికి ఉచిత కుట్టు శిక్షణ తరగతులు దోహదపడతాయని జన శిక్షణా సంస్థాన్ (జెఎస్ఎస్) చైర్మన్ సీఏ రామరాజు పేర్కొన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో జన శిక్షణా సంస్థాన్ సహకారంతో ఉచిత కుట్టు శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలను స్వయం ఉపాధి రంగంలో ప్రోత్సహించేందుకు ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణా కాలంలో కావల్సిన స్టేషనరీ, మెటీరియల్‌ను ఉచితంగా అందిస్తామన్నారు. ఏదో ఒక రంగంలో స్కిల్లుండాలి ఉంటేనే ఉపాధి దక్కుతుందన్నారు. స్త్రీలకు ఆర్థిక స్వావలంబన ఇస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆ దిశలో మహిళలు పయనించాలన్నారు. ప్రతి రోజూ మూడు గంటలు కుట్టు మిషన్ శిక్షణ స్కిల్లుండాన్ని మహిళలకు నేర్పిస్తామన్నారు. శిక్షణలో స్కిల్లుండాం సాధించిన మహిళలకు సర్టిఫికేట్లు కూడా జారీ చేస్తామన్నారు. ఈ సర్టిఫికెట్ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో భవిష్యత్తుల్లో ఉపయోగకరంగా ఉంటుందని జెఎస్ఎస్ చైర్మన్ రామరాజు తెలిపారు. కాస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు అనకాపల్లి బ్రాంచి అధిపతి టి.మురళిమోహన్ మాట్లాడుతూ శిక్షణ అనంతరం ఉపాధి కల్పనలో భాగంగా అర్హులకు కుట్టు మిషన్ల కొనుగోలుకు బ్యాంకు రుణాలు మంజూరు చేస్తుందన్నారు. సమావేశంలో గ్రంథాలయ అధ్యక్షుడు డి.నూకఅప్పారావు, కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ, కోశాధికారి బీకెట్టి కృష్ణఅప్పారావు, సభ్యులు బొడ్డేటి జగ్గఅప్పారావు, కర్రి శివన్నారాయణ, కుట్టు మిషన్ శిక్షకురాలు రాపేటి ప్రేమలత, జెఎస్ఎస్ ప్రొగ్రాం కన్వీనర్ కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సీతంరాజు సుధాకర్ ను మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఎమ్మెల్సి సీతంరాజు సుధాకర్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఏ.పి.టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ పిలుపునిచ్చారు. పర్యటనలో భాగముగా వై.ఎస్.ఆర్.సి.పి.పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ సీతానగరం మండలం,కామందరవలస బూర్జ గ్రామ పెద్దలు వాకాడ నాగేశ్వరరావు బుర్జ ఎంపిటిసి గార్లని మర్యాదపూర్వకంగా కలిసి వారితో గ్రాడ్యుయేట్ ఓటర్లకు నిర్వహించిన అవగాహన ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది ..ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా నిర్వహిస్తున్న శాసనమండలి ఎన్నికలలో భాగంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యములో అమలు చేయబడిన అనేక సంక్షేమపథకాలు ముఖ్యంగా విద్య మీద ప్రభుత్వం చేస్తున్న కృషిని సామాజిక అభివృద్ధి కొరకు ప్రభుత్వము నుండి అందిస్తున్నటువంటి తోడ్పాటును ప్రచార కార్యక్రమములో సవివరముగా విద్యావంతులు మరియు గ్రాడ్యుయేట్ ఓటర్లకు వివరిస్తూ విద్యావంతులు మరియు ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీగా నామినేషన్ సమర్పించిన సీతం రాజు సుధాకర్ ని రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించే విధముగా కృషి చేయాలని కోరడం జరిగింది, మొదటి ప్రాధాన్యత క్రింద క్రమం వోట్ 1 గా సీతంరాజు సుధాకర్ గారి పేరు ఎదురుగా వేసి అదేవిధముగా గ్రాడ్యుయేట్ ఓటర్లు అందరికి కూడా అవగాహన కల్పిస్తూ అత్యధిక మెజారిటీతో విజయం సాధించేలా అందరూ కలిసి సహకరించాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బూర్జ మండలం ఎంపిటిసి చిన్నం నాయుడు , బలరాం ఇతర గ్రామ పెద్దలు, కామందొర వలస మాజి సర్పంచ్ బుడితి గౌరునాయుడు ముకుంద వివిధ సంఘాల ప్రతినిధులు, గ్రాడ్యుయేట్ ఓటర్లు,గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏయూ తెలుగు విభాగంలో ఆహ్వాన వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయ తెలుగు విభాగం స్నాతకోత్తర విద్యార్థులు యం ఏ తెలుగు మొదటి సంవత్సరం చేరిన విద్యార్థులకు స్వాగత వేడుకలను నిర్వహించారు. తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య జి యోహాన్ బాబు మాట్లాడుతూ రెండవ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సర విద్యార్థులకు ఆహ్వాన వేడుకలు నిర్వహించటం అభినందనీయమని తెలుగు సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా విభాగాన్ని తీర్చిదిద్దటం ఆనందంగా ఉందన్నారు.కొత్త వారిని ఏంతో ఆత్మీయంగా తమ ఇంటికి ఆహ్వానించి అప్యాయత అందించినట్లుగా రెండవ సంవత్సరం విద్యార్థులు చేయటం వలన నాయకత్వ లక్షణాలతో పాటు గౌరవ మర్యాదలు నేర్చుకుంటారన్నారు. విద్యార్థులలో సృజనశీలత పెంచే ఈ కార్యక్రమాలు వారి భవిష్యత్ జీవితాలను నిర్దేశిస్తాయన్నారు. మంచి ఆలోచనలతో స్నేహశీలతతో విద్యార్థులందరూ కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధిస్తారని, సుమున్నత లక్ష్యాలు సాధించాలంటే సీనియర్ జూనియర్ అనే బేధభావాన్ని వదిలివేయాలన్నారు.తెలుగు సాహిత్యాన్ని బాగా అధ్యయనం చేస్తే ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని సినిమా,పత్రికా,పర్యాటక రంగాలు ద్వారాలు తెరచి ఎదురుచూస్తున్నాయని విద్యార్థులు మార్కులు కోసం కాకుండా మనస్సు పెట్టి అవగాహనతో చదువుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చాన్నారు. విద్యార్థులు సదస్సులు,సమావేశాలలో విరివిగా పాల్గొంటూ వివిధ పత్రికలకు వ్యాసాలు పంపటం ద్వారా సృజనశీలతతో పాటు మేధాశక్తి సంచదను పెంపొందించుకోవచ్చన్నారు.సీనియర్ విద్యార్థులు బాబ్జి, ఉదయలక్ష్మి, సందీప్, కేదారసాయి జూనియర్ విద్యార్థులకు తమ అనుభవాలతో కూడిన సూచనలు సలహాలు అందించారు.ఆహ్వాన వేడుకలలో భాగంగా జరిగిన ఆటలపోటీలలో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేసారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డా అయ్యగారి సీతారత్నం ,డా అన్నంశెట్టి ఈశ్వరమ్మ ,డా బూసి వెంకటస్వామి ,డా కట్టెపోగు రత్నశేఖర్ ,డా పెండ్యాల లావణ్య ,శ్రీ ఆతుకూరి వెంకటేశ్వర్లు (యోగి) ,పరిశోధన విద్యార్థులు ,స్నాతకోత్తర విద్యార్థులు ,అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జివిఎంసిలో "స్పందన"కు 55 వినతులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మీటింగ్ హాలు నందు "స్పందన" కార్యక్రమంను జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ ఎస్ ఎస్ వర్మ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించామని వాటిలో ఒకటవ జోన్ కు 1, రెండవ జోన్ కు 3, మూడవ జోన్ కు 16, నాల్గవ జోన్ కు 8, ఐదవ జోన్ కు 10, ఆరువ జోనుకు 10, ఎనిమిదవ జోన్ కు 6, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 1 ఫిర్యాదు, మొత్తము 55 ఫిర్యాదులు వచ్చయన్నారు. వీటిలో పరిపాలన & అక్కౌంట్స్ కు 1, రెవెన్యూ నకు 6, ప్రజారోగ్యానికి 4, టౌన్ ప్లానింగ్ కు 26, ఇంజినీరింగ్ & హార్టికల్చర్ కు 14, యుసిడికి 4 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ప్రతివారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో..., ఆ తరువాత వారం వచ్చే "స్పందన" కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలుతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని తెలిపారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నాయో తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసి రావు, పట్టణ ప్రణాళిక అధికారి బి. సురేష్ కుమార్, సెక్రెటరి పి. నల్లనయ్య, డిడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, డిసి(రెవెన్యూ) ఫణిరాం, రీజనల్ ఫైర్ ఆఫీసర్ సిహెచ్ కృపానాం, డిపిఓ చంద్రిక, డిసిపిలు, ఎసిపిలు, డిఇఇ శ్రీనివాస రావు, పిఓ(యుసిడి) సూర్యకళ, పర్యవేక్షక ఇంజినీర్లు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ప్రారంభం

విజయనగరం: భారత సైనిక దళాల్లో అగ్నివీర్ నియామక ప్రక్రియ ప్రారంభమయ్యిందని, విశాఖపట్నం రిక్రూట్‌మెంట్ సెంటర్ డైరెక్టర్ కల్నల్ వినయ్‌కుమార్ చెప్పారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియను వివరించారు. అగ్నివీర్ నియామకాల కోసం ఫిబ్రవరి 16 నుంచి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమయ్యిందని, మార్చి 15వరకు రిజిస్ట్రేషన్లు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. గత రిక్రూట్‌మెంట్‌లకు భిన్నంగా, అగ్నివీర్ ఎంపిక కోసం ముందుగా ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, నిర్ణీత తేదీల్లో నిర్వహించిన ఆన్‌లైన్ టెస్టు తరువాత, దానిలో ఉత్తీర్ణులైన వారికి శారీరక ధారుఢ్య పరీక్ష, వైద్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడతో సహా దేశంలో మొత్తం 76 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కంప్యూటర్ ఆధారిత ఆన్‌లైన్ రాత పరీక్ష జరుగుతుందని, ఈ మార్పులను అభ్యర్థులు గమనించాలని సూచించారు.

అభ్యర్థుల వయసు 17 సంవత్సరాల 6 నెలలు నిండి, 21 ఏళ్ల లోపు ఉండాలని, ఆయా పోస్టులను బట్టి పదో తరగతి నుంచి ఇంటర్ మీడియట్ ఉత్తీర్ణత, ఇతర సాంకేతిక అర్హతలు ఉండాలని చెప్పారు. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ జనరల్ డ్యుటి (ఉమెన్ మిలటరీ పోలీస్), అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్, స్టోర్ కీపర్, అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్, అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్ 8వ తరగతి పాస్ మొదలగు ఆరు రకాల విభాగాల్లో రిక్రూట్‌మెంట్ జరుగుతోందని చెప్పారు. తొలిసారిగా మహిళలకు కూడా ఎంపిక నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. పూర్తిగా ప్రతిభ ఆధారంగా రిక్రూట్‌మెంట్ ప్రక్రియ జరుగుతుందని, మధ్యవర్తులను, దళారులను నమ్మి మోసపోవద్దని కల్నల్ వినయ్ కుమార్ యువతను కోరారు.

జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు మాట్లాడుతూ, భారత సైన్యంలో యువత భాగస్వామ్యాన్ని మరింత పెంచేందుకు ప్రభుత్వం అగ్నిపథ్ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. సైనిక దళాల్లో సేవలందించేందుకు అగ్నివీర్ నియామక ప్రక్రియ యువతకు ఒక సువర్ణావకాశమని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విలేకర్ల సమావేశంలో మేజర్ డాక్టర్ జివిస్ రంభాచా తదితరులు పాల్గొన్నారు. నియామక ప్రక్రియకు సంభందించిన పోస్టర్లను విడుదల చేశారు.

స్పందనకు 294 అర్జీలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీలను సంతృప్తికరంగా ఉండేలా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా., జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డీఆర్వో కె.శ్రీధర్‌రెడ్డి, జెడ్పీ సీఈవో ఎన్వీపీ సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డీఎస్ సునీతలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం 294 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులకు మార్గనిర్దేశనం చేస్తూ అర్జీలు పరిష్కారమయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు , కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మూల్యాంకన కేంద్రం పరిశీలించిన రెక్టార్ ఆచార్య కె.సమత

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రశ్నాపత్రాల మూల్యాంకన కేంద్రాన్ని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత సోమవారం ఉదయం సందర్శించారు. బిఈడి మూడో సెమిస్టర్ ప్రశ్నాపత్రాల మూల్యాంకనం జరుగుతున్న విధానాన్ని ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. కార్యక్రమంలో విద్య విభాగాధిపతి ఆచార్య టి.పారోన్ రాజు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిములంతా వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజుని బలపర్చండి

కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్రలో వున్న ముస్లిం మైనారిటీ గ్రాడ్యుయేట్ ఓటర్లంతా అధికార వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ను బలపరచాలని వుడా మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ మైనారిటీ నాయకుడు షేక్ అబ్దుల్ రెహ్మాన్ కోరారు. సోమవారం నగరంలోని డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల సంక్షేమానికి అహరహం శ్రమిస్తున్న వైసిపిని బలపర్చాల్సిన అవసరం వుందన్నారు. దీన్ని దృష్టిలో వుంచుకొని ముస్లిం మైనారిటీ వర్గమంతా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి వెన్నుదన్నుగా నిలవాల్సిన అవశ్యకత ఉందన్నారు.

గతంలో చంద్రబాబు పాలనలో విశాఖ నగరంలోని ప్రభుత్వ ప్రైవేట్ స్థలాలు దోపిడీకి గురయ్యాయని విమర్శించారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం కేవలం అభివృద్ధి కోసమే ప్రభుత్వ స్థలాలు కేటాయిస్తూం దన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో జీవిఎంసీ కార్పొరేటర్ సాదిక్, వక్ఫ్ బోర్డు మెంబర్ షబ్బం ఆఫ్రాట్, జీవీఎంసీ కో ఆప్టెడ్ మెంబర్ షరీఫ్, హజ్ కమిటీ మెంబర్ రహ్మతుల్లాబేగ్, మైనారిటీ సభ్యుడు షేక్ బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

AGARWAL MAHASABHA, VISAKHAPATNAM

(Regd. Society No : 619 / 1993)

Office : # 49-22-5, Sankaramatam Road, Visakhapatnam - 16

FREE DISTRIBUTION OF WHEEL CHAIR, WALKER & WALKING STICKS

Date & Time : 14.03.2023, Tuesday 9:00 a.m

Venue : Rajasthani Sanskritic Mandal, Maharani Peta, Visakhapatnam

Programme Co-ordinator : Sanjay Agarwal 92466 20123

ఉచిత పంపిణీ కార్యక్రమం 14.03.2023

మరిన్ని వివరాలకు, పేరు సమోదుకు : సంజయ్ అగ్రవాల్ 92466 20123

President : Bijendrakumar Gupta

Secretary : Devakinandan Khemka

Programme Chairman : Sumanprakesh Saraogi

Programme Co Chairman : Chandmal Agarwal

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488